# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 119 | సోమవారం 28 -04 -2025 | పేజీలు : 12 | వెల - 3




# రూటు మార్చిన రేషన్ మాఫియా

**టాంజానియాకు కాకుండా ఫిలిప్పైన్స్‌కు ఎగుమతి**
**తెలంగాణ నుంచి అధికారికంగా అక్కడకు ఎగుమతులు**
**డిమాండ్‌తో అదే మార్గంలో విజయవాడ 'సిండికేట్'**
**రూట్లు మార్చి, నిఘాను ఏమార్చి అక్రమ రవాణా**




రేషన్ మాఫియా మళ్లీ రూటు మార్చింది. ఇటీవలి వరకు విజయవాడ నుంచి టాంజానియాకు తరలిస్తున్న పేదల బియ్యాన్ని తాజాగా ఫిలిప్పైన్స్‌కు మళ్లిస్తోంది. అక్కడి వాళ్లు మన బియ్యాన్ని కొనుగోలు చేయటానికి ఆసక్తి చూపిస్తుండటంతో మాఫియా ఈ మార్గం ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఫిలిప్పైన్స్‌కు కూడా ముంబై పోర్టు నుంచే రవాణా జరుగుతున్న నేపథ్యంలో అక్కడికే ఉమ్మడి కృష్ణా? జిల్లా నుంచి పీడీఎస్ బియ్యం తరలుతోంది. విజయవాడ నుంచి ఇప్పటి వరకు బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్, నైజీరియా, టాంజానియా వంటి దేశాలకు రేషన్ బియ్యం తరలింపు జరగ్గా..



# కుప్పం మున్సిపల్ చైర్మన్ కుర్చీ ఎవరిదో?

**నేడే ఎన్నిక తమదేనని టీడీపీలో ధీమా**
**అంత ఈజీగా కాదంటున్న వైసీపీ**




**25 వసంతాల బిఆర్ఎస్ పండుగ రజతోత్సవం**

**గులాబిదండుతో నిండిన ఎల్కతుర్తి.**

**ఎందరో అమరుల త్యాగాలు, మడమ తిప్పని పోరాటంతోనే రాష్ట్ర సాధ్యం.**

**ఏనాటికైనా తెలంగాణకు శత్రువు కాంగ్రెస్.**

**బిఆర్ఎస్ పాలనలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమం.**

**అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్ని దివాళా తీయించిన కాంగ్రెస్.**

**బిఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్.**




# తెలంగాణకు అండా గులాబి జెండా

కేసముద్రం, ఏప్రిల్ 27(పల్లె వెలుగు

# తెలంగాణకు అండా గులాబి జెండా.







ప్రత్యేక పోరాటంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేండ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపిన చరిత్ర బిఆర్ఎస్ దే, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే రాష్ట్రాన్ని దివాళా తీయించిందని మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించారు. ఈ సందరరేగా రజతోత్సవ సభకు హాజరైన కేసీఆర్ ముందుగా అమరవీరుల స్థూపానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలతో నివాళులర్పించారు. ముందుగా ఇటీవల కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి ఒక నిమిషం మౌనం పాటించారు. అనంతరం సభనుద్దేశించి మాట్లాడుతూ 2001 లో ఒక్కడిగా ప్రారంభమైన ఉద్యమ ప్రస్థానం మీ అందరి సహకారంతో స్వరాష్ట్ర సాధన వరకు కొనసాగి, పది సంవత్సరాలు అప్రతిహతంగా అభివృద్ధి, సంక్షేమంలో ప్రగతి సాధించామన్నారు. "జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదభి గరీయసి" అన్న చందంగా స్వరాష్ట్ర సాధనకు ముందుకొచ్చినప్పుడు ఎన్నో అవహేళనలు ఎదుర్కొన్నామని, మఘ లో పుట్టింది.. పుబ్బలో మునుగుతుందన్నారు. కానీ టిఆర్ఎస్ ఆవిరావేంతో మేలుకున్న తెలంగాణ సమాజం రాష్ట్రాన్ని సాధించుకుందని, నాడు స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సహకారంతో జలదృశ్యంలో పురుడుపోసుకున్న గులాబి జెండా తెలంగాణకు అండగా మారిందన్నారు. 1957, 1969 లలో వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కాంగ్రెస్ కుట్రలో భగ్నమైందని, పదవుల ఆశతో అంతరించి, ఎందరో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. 2001 న బిఆర్ఎస్ ఆవిరావేం నుండి చెప్పిన మాట ఎత్తిన జెండా దించినా, పోరాటం ఆపిన రాళ్ళతో కొట్టి చంపండని చెప్పిన మాటకు కట్టుబడి పోరాటం సాగించామని, అయినా నాటి పాలకులు ఉద్యమం ఆపడానికి ఎన్నో కుట్రలు, కుతంత్రాలు చేశారని, అప్పటికి, ఇప్పటికీ తెలంగాణకు కాంగ్రెస్ మొదటి శత్రువన్నారు. టిఆర్ఎస్ ఏర్పాటు తర్వాత వంటా వార్పు, సకలజనుల సమ్మె, సాగరహారం, మిలియన్ మార్చ్ వంటి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. స్వాతంత్ర్యం వచ్చే వరకు పాలించిన ప్రతి ఒక్కరు రైతుల నుండి పన్ను వసూలు చేసిన వారే తప్ప వారికి న్యాయం చేసి ఆదుకున్నవారు లేరని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి సాగుభూమి విస్తీర?ం పెంచామని, రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చి, రైతు భీమా కూడా అమలు చేశామన్నారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదని, ఎందుకు కాంగ్రెస్ పాలనలో రైతుబంధు ఎందుకు అమలు కావట్లేదని ప్రశ్నించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణలక్ష్మి, చేపల పెంపకం వంటి ఎన్నో అజెండాలో చెప్పని పథకాలను అమలు చేశామన్నారు. పెట్టుబడులతో ఉపాధి అవకాశాలు పెంచామన్నారు. మెడికల్ కళాశాలల ఏర్పాటు, గురుకులాల ఏర్పాటుతో విద్యారంగంలో మార్పు తీసుకొచ్చామని, అలాంటిది నేడు రాష్ట్ర పరిస్థితి చూస్తే బాధేస్తుందని, పోరాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని సుభిక్షంగా చేసి అధికారాన్ని అప్పగిస్తే పాలన చేయలేక అన్నింటికీ బిఆర్ఎస్, కేసీఆర్ కారణమంటూ కాంగ్రెస్ కాలం వెళ్లదీస్తుందన్నారు. అలవికాని హామీలలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం దురిక్షేంగా మారిందన్నారు. ఓరుగల్లు పోరుగడ్డ అని అలాంటి గడ్డ మీద నుండి చెబుతున్న మాట రాబోయే కాలంలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. సుదూర ప్రాంతాల నుండి వ్యవప్రయాసల కోర్చి రజతోత్సవ సభకు హాజరైన ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు.



# రూటు మార్చిన రేషన్ మాఫియా

కొద్దిరోజులుగా ఆ రూటు మార్చారు. దీనికి ప్రత్యేక కారణం ఉంది. తెలంగాణ ప్రభుత్వం తమ రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లుల్లో ఆడించిన తర్వాత ఫిలిప్పైన్స్‌కు అధికారికంగా ఎగుమతి చేస్తోంది. గతంలో మిల్లుల్లో ఆడించిన తర్వాత ఆ బియ్యాన్ని ప్రజాపంపిణీ వ్యవస్థకు అందించే ది. ప్రజలు ఈ బియ్యాన్ని 30 శాతం మించి తినడం లేదన్న ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మార్కెట్‌లో సన్నబియ్యాన్ని కొనుగోలు చేసి కార్డుదారులకు అందిస్తోంది. ఇదే సమయంలో రైతుల నుంచి కొన్న ధాన్యాన్ని మిల్లు ఆడించి ఫిలిప్పైన్స్‌కు ఎగుమతి చేస్తోంది. దీంతో తెలంగాణ నుంచి విజయవాడకు రేషన్ బియ్యం అక్రమ రవాణా తగ్గిపోయింది. దీంతో ఇక్కడి రేషన్ మాఫియా సిండికేట్ ఫిలిప్పైన్స్‌లో బియ్యానికి ఉన్న డిమాండ్‌ను సొమ్ము చేసుకోవాలన్న ఉద్దేశంతో తమ రూటును టాంజానియా నుంచి ఫిలిప్పైన్స్‌కు మార్చింది. అక్కడకు ఎగుమతి చేసేందుకు మాస్టర్ ఆపరేటర్లతో సంప్రదింపులు జరిపింది. రేషన్ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేయటంలో వీరిదే కీలకపాత్ర. ఆయా దేశాల్లో కొనుగోలు చేసే మాస్టర్ ట్రేడర్లతో వీరికి సంబంధాలు ఉంటాయి. ఫిలిప్పైన్స్‌లోని మాస్టర్ ట్రేడర్లతో ఒప్పందం చేసుకుని రేషన్ బియ్యాన్ని తరలించే ఏర్పాట్లు చేపట్టారు.

# కుప్పం మున్సిపల్ చైర్మన్ కుర్చీ ఎవరిదో?

కుప్పం మున్సిపల్ చైర్మన్ కుర్చీ గెలుచుకోవడానికి అధికార, ప్రతిపక్షాలు సిద్ధమయ్యాయి. చైర్మన్ కుర్చీ తమదేనన్న ధీమా టీడీపీలో కనిపిస్తోంది. అంత ఈజీగా వదులుకోకూడదన్న పట్టుదల వైసీపీలోనూ కనిపిస్తోంది. మరోవైపు చైర్మన్ ఎన్నిక సోమవారం నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లను అధికార యంత్రాంగం ఆదివారం పూర్తి చేసింది. కుప్పంలో అంతా ప్రశాంతంగా ఉన్నట్టే కనిపిస్తోంది కానీ, ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో కుప్పం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సోమవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట మధ్య జరగనుంది. 22వ తేదీన ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో అధికార, ప్రతిపక్షాలు రెండూ ఆ పదవిని కైవసం చేసుకోవడానికి రంగంలో దిగాయి. వైసీపీకి టాటాచెప్పి టీడీపీలో చేరిన డాక్టర్ సుధీర్ తన మున్సిపల్ చైర్మన్ పదవితోపాటు 16వ వార్డునుంచి గెలుచుకున్న కౌన్సిలర్ పదవికి కూడా గతేడాది నవంబరు 6వ తేదీన రాజీనామా చేశారు. అప్పటినుంచి మున్సిపల్ చైర్మన్ పదవి ఖాళీగానే ఉంది. మున్సిపాలిటీలో 25 వార్డులుండగా, 16వ వార్డు ఖాళీ కావడంతో 24 మంది కౌన్సిలర్లే ప్రాతినిథ్యం వహిస్తున్నారు. పార్టీ తరపున గెలిచినవారు ఆరుగురు, తర్వాత పార్టీలో చేరిన నలుగురితో కలిపి అధికార టీడీపీకి 10 మంది కౌన్సిలర్లు, వైసీపీకి 14 మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఈ 24 మంది కౌన్సిలర్లకు కాక టీడీపీ, వైసీపీ ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భరత్‌లకు, స్థానిక ఎమ్మెల్యే కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూడా ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఓటు హక్కు ఉంది. ఈ ప్రకారం తీసుకుంటే సభ్యుల సంఖ్య మొత్తం 27 అవుతుంది. ప్రత్యేక మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఎన్నిక జరపడానికి కోరం కావాలంటే 14 మంది సభ్యులు హాజరు కావాల్సి ఉంటుంది.

# ఎల్కతుర్తిలో కేసీఆర్ ప్రసంగంపై కాంగ్రెస్ మంత్రుల ఫైర్

**మంత్రులు పొంగులేటి, సీతక్క, జూపల్లి, పొన్నం తీవ్ర విమర్శలు**

**కేసీఆర్ మనసు విషంతో నిండిందని, కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరించారన్న పొంగులేటి**

**రాష్ట్ర అప్పులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఆరోపణ**

**అధికారం పోయిన అక్కసుతోనే కేసీఆర్ విమర్శలు చేస్తున్నారన్న మంత్రి సీతక్క**

**కేసీఆర్‌లో ఇంకా గర్వం తగ్గలేదన్న జూపల్లి**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ రజతోత్సవ సభలో చేసిన ప్రసంగంపై రాష్ట్ర మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయిందని, ఆయన ప్రసంగంలో కాంగ్రెస్‌ను విలన్‌గా చూపించడం తప్ప మరేమీ లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. మంత్రులు సీతక్క, జూపల్లి కృషా?రావు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి పొంగులేటి నేడు హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. కేసీఆర్ ప్రసంగంలో మంచి సలహాలు, సూచనలు ఉంటాయని ఆశించామని, కానీ కడుపంతా విషం నింపుకొని మాట్లాడటం బాధ కలిగించిందని పొంగులేటి అన్నారు. "తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరిస్తారా? రెండుసార్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారు. గత సీఎం పాలన వల్లే ధనిక రాష్ట్రం అప్పుల పాలైంది. అయినా మేము ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం" అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జరిగిన ఐదారు అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ కేవలం రెండుసార్లే హాజరయ్యారని, అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా వెళ్లలేదని విమర్శించారు. "కేసీఆర్ దొరలా పరిపాలిస్తే, మా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అందుబాటులో ఉంది. కాంగ్రెస్ అందిస్తున్న మంచి పాలనను తట్టుకోలేకే కేసీఆర్ విషం కక్కుతున్నారు" అని పొంగులేటి మండిపడ్డారు.



గతంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్, తానే 150 ఎకరాల్లో వరి పండించారని, ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.82 వేల కోట్లు బకాయిలు పెట్టిందని, సర్పంచులకు తమ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని కేసీఆర్ అనడం హాస్యాస్పదమని, తమ ప్రభుత్వం వచ్చాక ఇంకా సర్పంచ్ ఎన్నికలే జరగలేదని, వారు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభకు ఆటంకాలు సృష్టించామన్న ఆరోపణలను ఖండించారు. తాము అడ్డుకుంటే సభ జరిగేదా అని ప్రశ్నించారు. యూనివర్సిటీ ఆస్తులు అమ్ముతున్నామన్న ఆరోపణల్లో నిజం లేదని, ధరణి పోర్టల్ లో జరిగిన కుంభకోణాల గురించి, ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం గురించి కేసీఆర్ ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విఫలమైందని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చినా దాని గురించి ప్రస్తావించకపోవడం విడ్డూరమన్నారు. ఏ అంశంపైనైనా అసెంబ్లీలో చర్చకు సిద్ధమని, కేసీఆర్ తేదీ చెప్పాలని సవాల్ విసిరారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని బీసీ నేతకు ఇవ్వాలని, దళితుడికి కనీసం ప్రతిపక్ష నేత హోదా అయినా ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ పగటి కలలు కంటున్నారని, మళ్లీ సీఎం అవుతాననే భ్రమలో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని పొంగులేటి అన్నారు. ప్రజలు ఓడించినా కేసీఆర్‌లో గర్వం ఇంకా తగ్గలేదని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృషా?రావు వ్యాఖ్యానించారు. పార్టీ వేదికపై కేసీఆర్ తప్ప మరెవరూ మాట్లాడకపోవడం ఆయన నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. భారాస నేతలు నిజాయితీపరులైతే పార్టీ ఖాతాలో వేల కోట్లు ఎలా ఉన్నాయని ప్రశ్నించారు. కేసీఆర్ అవకాశవాదిలా మాట్లాడారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని గతంలో అన్న కేసీఆర్, ఇవాళ ఆమెను విలన్‌గా చిత్రీకరించడం అవకాశవాదమని అన్నారు. అధికారం పోయిందనే అక్కసుతోనే కేసీఆర్ మాట్లాడుతున్నారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. అధికారం పోయాక కుటుంబంలో వస్తున్న చీలికలపైనే కేసీఆర్ బాధపడుతున్నారు తప్ప ప్రజల గురించి కాదని అన్నారు. తమ ప్రభుత్వం 15 నెలల్లో 59 వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే అవమానిస్తున్నారని, గతంలో పోలీసు వ్యవస్థను కేసీఆర్ అంత దారుణంగా ఎవరూ వాడుకోలేదని ఆరోపించారు.

# కలెక్టరేట్లో గ్రీవెన్స్:జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్




**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 27 పల్లె వెలుగు ప్రతినిధి** అనంతపురం కలెక్టర్ కార్యక్రమం లో సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం,(పీ.జి.ఆర్. యస్.) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 నుంచి, మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తామన్నారు. అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పులను తీసుకురావాలని సూచించారు.

# ఎస్. ఫ్. ఐ. విద్యార్థి సంఘానికి రాజీనామా చేసిన సంఘం నాయకులు




**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 27 పల్లె వెలుగు ప్రతినిధి** ఎస్.ఎఫ్.ఎ.పట్టణ అధ్యక్షుడు తరుణ్, కార్యదర్శి చంద్రశేఖర్, విద్యార్థి సంఘానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. సంఘంలో దాదాపు 8 సంవత్సరాలుగా అనేక పోరాటాలలో భాగస్వాములయ్యామని, కానీ గత రెండు నెలలుగా క్రితం జిల్లా అధ్యక్షుడు వీరేష్ సొంత నిర?యాలు తీసుకుని కొత్త పట్టణ కమిటీని ఏర్పాటు చేసి

# 'పాకిస్థాన్ రత్న'... సిద్ధరామయ్యపై బీజేపీ ఫైర్

**పాకిస్థాన్ తో యుద్ధం వద్దంటూ సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యలు మండిపడుతున్న బీజేపీ నేతలు**

సిద్ధరామయ్య పాకిస్థాన్ లో రాత్రికి రాత్రే ఫేమస్ అయిపోయారంటూ ఆర్. అశోక ఎద్దేవా పాకిస్థాన్‌తో యుద్ధం వద్దంటూ కరా?టక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారాన్ని రేపాయి. తాను పాకిస్థాన్‌తో యుద్ధానికి అనుకూలం కాదంటూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. సిద్ధరామయ్య వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కరా?టక అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఆర్.అశోక స్పందిస్తూ... సిద్ధరామయ్యను 'పాకిస్థాన్ రత్న'గా అభివరి?ంచారు. "మీ అవివేకపు, అర్థరహిత వ్యాఖ్యలతో మీరు రాత్రికి రాత్రే పాకిస్థాన్‌లో ఫేమస్ అయిపోయారు" అని ఎద్దేవా చేశారు. సిద్ధరామయ్య వ్యాఖ్యలపై సొంత పార్టీ నేతల నుంచి కూడా భిన్న స్వరాలు వినిపించాయి. కాంగ్రెస్ నేత హెచ్ఆర్ శ్రీనాథ్ మాట్లాడుతూ, "ఇది సిద్ధరామయ్య వ్యక్తిగత ప్రకటన, కాంగ్రెస్ పార్టీ వైఖరి కాదు. ఇలాంటి వ్యక్తిగత ప్రకటనలు చేయాలనుకుంటే, పార్టీకి, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి చేయవచ్చు. పాక్ కు వ్యతిరేకంగా దేశమంతా ఏకతాటిపై నిలవాలని రాహుల్ గాంధీ తదితరులు పిలుపునిచ్చారు. దాన్ని పాటించకుండా వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం చాలా తప్పు" అని అన్నారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాత్రం సీఎం వ్యాఖ్యలపై స్పందించడానికి నిరాకరించారు. "ఉగ్రదాడిపై కాంగ్రెస్ పార్టీ ఒక వైఖరి తీసుకుంది. సీఎం ఏమన్నారో నేను వ్యాఖ్యానించదలచుకోలేదు. మీరే ఆయన్ను అడగాలి" అని తెలివిగా బదులిచ్చారు.




# ఆ కుటుంబాలకు 30 లక్షల పరిహారం




మాన్యువల్ స్కావెంజింగ్‌తో పాటు మురుగు డ్రెయిన్లు శుభ్రం చేస్తూ మరణించిన పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు పరిహారం, పునరావాసంపై హైకోర్టు కీలక ఉత్తర్వులిచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా బాధిత కుటుంబాలకు రూ.30 లక్షల పరిహారంతో పాటు పూర్తి పునరావాసం కల్పించాలని స్పష్టం చేసింది. పునరావాసంలో భాగంగా బాధిత కుటుంబసభ్యుడికి ఉద్యోగ భద్రత, పిల్లలకు విద్యా సదుపాయాలు, నైపుణ్య శిక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రస్తుత కేసులో మృతుడు మాణిక్యాలరావు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేసేవాడని, మ్యాన్‌హోల్ శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తూ అందులో పడి మృతి చెందాడని గుర్తు చేసింది. ఈ ఘటనను కార్పొరేషన్ ప్రమాదవశాత్తుగా జరిగిందని పేర్కొంటూ రూ.10 లక్షల పరిహారం చెల్లించిందని, అయితే సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా మిగతా రూ.20 లక్షలు ఒక నెలలో మాణిక్యాలరావు భార్యకు చెల్లించాలని ఆదేశించింది. బాధితుడి భార్యకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించినట్లు కార్పొరేషన్ చెప్పిందని, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఆమెకు ఉద్యోగ భద్రత ఉన్న కొలువు ఇవ్వడంతో పాటు పూర్తి పునరావాసం కల్పించాలని సీఎసకు స్పష్టం చేసింది. రెండు నెలల్లో తగిన ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించింది.

**ఒక్క కుటుంబానికే పరిమితం చేయొద్దు** రూ.30 లక్షల పరిహారం చెల్లింపు ఒక్క మాణిక్యాలరావు కుటుంబానికే పరిమితం చేయకుండా మురుగు డ్రెయిన్లు శుభ్రం చేస్తూ ప్రాణాలు కోల్పోయిన వారందరి కుటుంబాలకు చెల్లించాల్సిన అవసరం ఉందని హైకోర్టు పేర్కొంది. 1993 నుండి ఇప్పటివరకు మాన్యువల్ స్కావెంజింగ్ చేస్తూ మరణించిన కార్మికుల వివరాలను సంబంధిత కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, స్థానిక సంస్థలు, కార్మిక సంఘాల నుండి సేకరించాలని పురపాలక శాఖ కమిషనర్‌ను ఆదేశించింది. మాన్యువెల్ స్కావెంజింగ్ మరణాలకు బాధ్యులైన అధికారులను గుర్తించి వారి సర్వీసు రికార్డులో నమోదు చేసి, ప్రమోషన్ అర్హత కోల్పోయేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల విషయంలో సంబంధిత కాంట్రాక్టర్‌ను గుర్తించి, వారి నుంచే పరిహారం వసూలు చేయాలని పేర్కొంది. ఈ కేసులో ఇతర అంశాలపై లోతైన విచారణ జరిపేందుకు తదుపరి విచారణను జూలై 16కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవి ధర్మాసనం ఇటీవల ఉత్తర్వులు జారీచేసింది.

**నిబంధనలకు విరుద్ధంగా అధికారులు..!** మాన్యువల్ స్కావెంజర్ల నియామక నిషేధం, పునరావాస చట్టం-2013 నిబంధనలకు విరుద్ధంగా విజయవాడ కార్పొరేషన్ పరిధిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా మాన్యువల్ స్కావెంజింగ్ అనుసరిస్తున్నారని పేర్కొంటూ విశ్రాంత ఉద్యోగి టి.దాలయ్య హైకోర్టులో పిల్ వేశారు. పిటిషనర్ తరఫు న్యాయవాది పి.రవితేజ వాదనలు వినిపిస్తూ... విజయవాడ కార్పొరేషన్ పరిధిలో 250 మంది మాన్యువల్ స్కావెంజర్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. మ్యాన్‌హోల్ శుభ్రం చేస్తూ మాణిక్యాలరావు మరణించినట్లు 2023 సెప్టెంబరు 8న పత్రికల్లో కథనం వచ్చిందని, అయితే 2022 ఏప్రిల్ 18న విజయవాడ లెమన్ ట్రీ హోటల్ సమీపంలో 20 మంది పారిశుధ్య కార్మికులు మ్యాన్యువల్ స్కావెంజింగ్ చేస్తున్నారని, ఫోటోలతో సీఎస్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ.. అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. విజయవాడ కార్పొరేషన్ తరఫున స్టాండింగ్ కౌన్సిల్ వాదనలు వినిపిస్తూ... కార్పొరేషన్ల పరిధిలో మ్యాన్యువల్ స్కావెంజింగ్ అమలు చేయడం లేదని, యంత్రాల ద్వారానే మ్యాన్‌హోల్స్, మురుగు డ్రెయిన్లు శుభ్రం చేస్తున్నారని పేర్కొన్నారు. వరద డ్రెయిన్ శుభ్రం చేస్తుండగా మాణిక్యాలరావు ప్రమాదవశాత్తూ మ్యాన్‌హోల్‌లో పడి మృతిచెందాడని నివేదించారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శిని అగౌరవంగా మాట్లాడిన డిప్యూటీ స్పీకర్ ను బర్తరఫ్ చేయాలి.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే.ప్రభాకర్ రెడ్డి డిమాండ్.

**కడప పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 27** 2025 ఏప్రిల్ 27వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు, కడప స్థానిక రామక ృష? నగర్ లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో, కామ్రేడ్ ఎస్.గౌసియా బేగం అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం కడప జిల్లా కమిటీ "జిల్లా విస్త ృత సమావేశం" జరిగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే.ప్రభాకర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మనోహర్, ఏ.రామ్మోహన్, వి.అన్వేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాసుల రెడ్డి, పి.దస్తగిరి రెడ్డి, కే.సత్యనారాయణ, కే.శీను, పి చాంద్ బాషా, లక్ష్మి, రాజా, మండల, పట్టణ, నగర కమిటీల కార్యదర్శులు, శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు. జిల్లా విస్త ృత సమావేశం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పై అగౌరవంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామరాజును రాష్ట్ర ప్రభుత్వం బర్తరఫ్ చేయాలని చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసి డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.ప్రభాకర్ రెడ్డి గారు సిపిఎం జిల్లా విస్త ృత సమావేశం ను ఉద్దేశించి మాట్లాడుతూ... నేడు ప్రపంచంలో పెట్టుబడిదారీ దేశాల్లో ఆర్థిక సంక్షోభం పెరిగిందని , ప్రజల్లో అసంత ృప్తి కారణంగా పెట్టుబడిదారీ దేశాలు కొన్ని ప్రభుత్వాలు కనపడుతున్నాయని, అమెరికా నూతన అధ్యక్షులు ట్రంప్ అనేక దేశాలపై మోయలేని సుఖాలను మోపి "వాణిజ యుద్ధం" ప్రారంభించారని అన్నారు. ప్రపంచ టెర్రరిస్ట్ దేశంగా పిలవబడుతున్న ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజలను ఊచకోత కోస్తున్నదని గుర్తు చేశారు. మరోవైపు శ్రీలంక ఎన్నికల్లో వామపక్ష కూటమి ప్రత్యామ్నాయ విధానాలతో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ మైనార్టీ ప్రభుత్వం నితీష్ కుమార్, చంద్రబాబు నాయుడు మద్దతుతో కేంద్రంలో నడుస్తోందని అన్నారు. బిజెపి దేశంలో 10 సంవత్సరాలుగా పరిపాలనలో హిందుత్వ మత ఉన్మాదాన్ని ప్రేరేపిస్తోందని, కుల వివక్షత ప్రేరణలు చేస్తోందని, ముస్లింల పైన, దళితుల పైన దాడులు పెరిగాయని అన్నారు. జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదులు చేసిన దాడిలో 26 మంది చనిపోయారని, ఉగ్రవాదులను అడ్డుకున్న ముస్లిం యువకుల్ని ఉగ్రవాదులు కాల్చి చంపారని నిజాలు,వాస్తవాలు ఇలా ఉండగా, దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వ ప్రచారం, బిజెపి సంఘపరివార శక్తులు ముస్లింలపై తప్పుడు ప్రకారం చేస్తున్నాయని దీన్ని ముస్లిం ఇతర సమాజం వ్యతిరేకించాలన్నారు. ఈ మారణ హోమానికి కేంద్ర ప్రభుత్వం భద్రత వైఫల్యం కారణమన్నారు. మోడీ, అమిత్ షాలే దీనికి బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో టిడిపి చంద్రబాబు నాయుడు తనది ఎన్డీఏ ప్రభుత్వం అని తరచూ చెబుతున్నారని కానీ కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తీసుకుని వచ్చి నా సందరాలు లేవన్నారు. సిపిఎం కార్యకర్తలు నిరంతరం ప్రజలతో ఉండాలని, ప్రజలను చైతన్యం చేయాలని, ప్రజా ఉద్యమాలు నడపాలని వారు పిలుపునిచ్చారు. ఉండి నియోజకవర్గం అల్లూరి సీతారామరాజు నగర్ ప్రాంతంలో పేదల ఇండ్లను కూల్చేసి రోడ్లపాలు చేసిన వారికి మద్దతు ఇచ్చిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రావు గారిపై అగౌరవంగా మాట్లాడిన డిప్యూటీ స్పీకర్ రఘు రామ క ృష?%శీ% రాజు పదవికి అనర్హుడని ఆయనను రాష్ట్ర ప్రభుత్వం బర్తరఫ్ చేయాలని వారు కోరారు. ముఖ్యంగా పేదలకు మంచి చేయాల్సినటువంటి ప్రజాప్రతినిది కూల్చేయమని చెప్పడం దుర్మార్గమని తెలిపారు. ఉన్నవాటిని అభివ ృద్ధి చేయాల్సింది పోయి ఇండ్లను తొలగించడం దారుణం అని తెలిపారు . సిపిఎం పార్టీ నిరంతరం పేదల పక్షాన పని చేస్తుందని తెలిపారు .వారికి జరిగిన అన్యాయాలపై అడిగితే నోటికొచ్చినట్టు దురసేలాడడం సరైనది కాదని ఆయన డిప్యూటీ స్పీకర్ పదవికి అనర్హుడని తెలిపారు. ఉండి ఎమ్మెల్యే , డిప్యూటీ స్పీకర్ గారు పేదలకు మంచి చేయకపోగా, రోడ్డు పాలు చేయడం సరైంది కాదన్నారు . కనుక రాజ్యాంగ బద్ద పదవిలో ఉంటూ, అన్ పార్లమెంట్ లాంగ్వేజ్ ఉపయోగించి అగౌరవంగా మాట్లాడిన డిప్యూటీ స్పీకర్ రఘు రామ క ృష?%శీ% రాజు పదవికి అనర్హుడని . కనుక డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు .లేకపోతే ప్రభుత్వానికి బుద్ధి వచ్చేవరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.




**నమస్కారములతో,**
**జి.చంద్రశేఖర్,**
**సిపిఎం జిల్లా కార్యదర్శి,**
**కడప జిల్లా.**

# భారతీయ శిల్ప కళా ప్రావీణ్యం

## అధునాతన పరికరాలు లేని -ఆనాటి కాలంలో అదతేమైనదీ శిల్పకళ.



**మంత్రాలయం ఏప్రిల్ 27 పల్లె వెలుగు (ప్రతినిధి)** పెద్దపెద్ద బండరాళ్ళను చెక్కి శిల్పులు తమ చాతుర్యాన్ని ఈప్రపంచానికి చాటి చూపెట్టారు. అదే ఉదాహరణకు అజంతా, ఎల్లోరా గుహలను పేర్కొనవచ్చు. భారతీయ శిల్పకళ వినూత్నమైనది.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**సి.బెళగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 27తారీకు** సి.బెళగల్ మండలంలో ని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబ డునని ఇన్చార్జి తహసిల్దార్ పురుషోత్తముడు తెలిపారు.కావున మండల ప్రజలు, రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రతి మండల స్థాయి అధికారి హాజరుకావాలని తెలిపారు.

## మెగా డిఎస్సి ముందు రాష్ట్ర ప్రభుత్వం టెట్ నిర్వహించాలి

### పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న




**కడప పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 27** రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ముందు టెట్ నిర్వహించి నిరుద్యోగ అభ్యర్థులను ఆదుకోవాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న విజ్ఞప్తి చేశారు. కడప నగరంలోని ఆదివారం పిడిఎస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల డీఎస్సీ విడుదల అవడంతో నిరుద్యోగులు సంతోషం వ్యక్తం చేశారని, ఈ తరుణంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఖచ్చితంగా టెట్ అర్హత సాధించాలనే నిబంధన డీఎస్సీ దరఖాస్తు చేసుకునేడానికి ఉందన్నారు. ఈ నిబంధన వల్ల ఈ విద్యా సంవత్సరం బిఈడి, డిఈడి వంటి పరీక్షలు ఉత్తీరు?లైన విద్యార్థులైన, అభ్యర్థులు లక్షలాది మంది ఉన్నారని,గత సంవత్సరం అక్టోబర్ లో టెట్ నిర్వహించారని, డీఎస్సీ నిర్వహించలేదని, కేంద్ర ప్రభుత్వం మరియు పాఠశాల విద్య శాఖ నిబంధనల ప్రకారం ఏటా రెండుసార్లు టెట్ నిర్వహించాల్సి ఉండగా ఈ సంవత్సరం టెట్ నిర్వహించకుండా డీఎస్సీ రాష్ట్ర విడుదల చేశారని కావున కూటమి ప్రభుత్వం స్పందించి డీఎస్సీ దరఖాస్తు గడువు పొడిగించి మళ్లీ టెట్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకుడు మహేష్ పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఐటీ లో స్పోర్ట్స్ కోట విద్యార్థులకు 2% రిజర్వేషన్ కల్పించాలి...



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 27**రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ఉద్యోగాలలో 3% రిజర్వేషన్ కేటాయించారు విద్యలో కూడా 3% రిజర్వేషన్ కేటాయించాలి...రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...కడప జిల్లా ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ లో స్పోర్ట్స్ కోటా విద్యార్థులకు 74 జీవో ప్రకారం 2% రిజర్వేషన్ కల్పించడం లేదని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భరేగా వారు మాట్లాడుతూ, యూత్ అడ్వాన్స్మెంట్ టూరిజం కల్చర్ క్రీడల శాఖ 9-8-2012 జీవో 74 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ శాఖలు విద్యాసంస్థలు, స్థానిక కార్పొరేషన్ బోర్డులు, గ్రంథాలయ సంస్థలు, మార్కెట్ కమిటీలు మరియు ఇతర ప్రభుత్వాల ద్వారా నిధులు మంజూరు చేయబడిన అన్ని ప్రభుత్వ స్థాయిలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు 2% స్పోర్ట్స్ కోట రిజర్వేషన్ వుండగా రాయలసీమ వ్యాప్తంగా ఉన్న ఒకే ఒక్క ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ లో స్పోర్ట్స్ కోట విద్యార్థులకు 0.5 మాత్రమే అమలవుతుందని వారు విమర్శించారు, రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ఇన్చార్జ్ రిజిస్ట్రార్ అమరేంద్ర కుమార్ ట్రిబుల్ ఐటీ ప్రవేశాలకు ఈనెల 25 న నోటిఫికేషన్ జారీ చేశారు అయితే పిహెచ్ సి, క్యాప్, ఎన్ సి సి, స్పోర్ట్స్, భారత్ స్కౌట్స్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ మే 28 నుంచి 31 వరకు నూజివీడు ట్రిబుల్ ఐటీ లో వెరిఫికేషన్ అని చెప్పారు కానీ వీటిలో ఎవరికి ఎంత రిజర్వేషన్ వర్తిస్తుంది అని చెప్పడంలో రహస్యము ఏముందని ఎస్సీ బీసీ వారికి రిజర్వేషన్ వుందని తెలిపారు స్పోర్ట్స్ కోట రిజర్వేషన్ ఎందుకు తెలియపరచలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ట్రిబుల్ ఐటీ లో స్పోర్ట్స్ కోట విద్యార్థులకు 74 జీవో ప్రకారం 2% రిజర్వేషన్ కల్పించి వందకు రెండు సీట్లు అమలు అయ్యేవిధంగా చర్యలు తీసుకోకుండా 0.5 మాత్రమే అమలు చేస్తూ 200 కు ఒక సీటు ఇస్తూ స్పోర్ట్స్ కోట విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని వారు విమర్శించారు, ఈ మధ్యనే కూటమి రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల విద్యార్థులకు ఉద్యోగాలలో 3% రిజర్వేషన్ కల్పిస్తున్నామని ఉత్తర్వులు జారీ చేశారు అయితే ఉద్యోగాలలో మాత్రమే కాకుండా విద్యలో కూడా 3% రిజర్వేషన్ కల్పించి క్రీడాకారులను మరింత అభివ ృద్ధి చేసే దిశగా పయనించాలని స్పోర్ట్స్ కోట విద్యార్థులకు 74 జీవో ప్రకారం 2%రిజర్వేషన్ కల్పించని ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ కళాశాలపై చర్యలు తీసుకోని విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందర్భరేగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

## బ్రహ్మంగారిమఠం మండలం రాజుపేట వద్ద ఆటో బోల్తా 16 మందికి గాయాలు ముగ్గురి పరిస్థితి విషమం

**బ్రీ,మటం పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 27** కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం రాజుపేట వద్ద ఆటో బోల్తా పడడం జరిగింది. 16 మంది గాయాలయ్యాయి గాయాలు అయినవారిని బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు. ఇందులో ముగ్గురికి పరిస్థితి విషమం
వారి పేర్లు కే సుభద్రమ్మ చెన్నంపల్లి మెట్ట 2. కే సరోజమ్మ నంది పల్లె ఇంద్రమ్మ నంది పల్లె మిగతా వారందరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు ఒక మైనర్ బాలుడు తోలడం వల్ల ఆటో ప్రమాదం జరిగిందని పనికి వెళ్లిన లక్ష్మీదేవి తెలిపారు,

# కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారుల జీవితాలలో వెలుగులు

**రాయచోటి పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 27** మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో 20, వేలు ఆర్థిక సాయం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కూటమి ప్రభుత్వం రాకతో మత్యకారుల జీవితాలలో వెలుగులు నింపడం జరిగిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భరేగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో మత్యకారులకు రూ. 20,000 సాయం విడుదల చేస్తామని చెప్పిన హామీని నెరవేర్చడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరు తోందన్నారు. మత్స్యకారుల సేవలో పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్యకారుల సంక్షేమాన్ని ద ృష్టిలో ఉంచుకొని వేట నిషేధ సమయంలో ఆర్థికసాయం రెట్టింపు చేసి విడుదల చేయడం జరిగింది. దీని వల్ల 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ధి చేకూరింది. సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని నిర?యించడం జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచి మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపడం జరిగింది గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు పెట్టామన్నారు. కానీ ఒక్క మత్స్యకారుడు కూడా బాగుపడలేదన్నారు 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భ ృతిని ప్రవేశ పెట్టింది 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు ఖర్చు పెట్టాము. అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా ఇవ్వడం జరిగింది రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందించడం జరుగుతోంది మత్స్యకారులు చేపల వేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్గ్రేషియో చెల్లిస్తున్నాము వేటకు వెళ్లే బోట్లకు లీటర్ డీజిల్పై రూ.9 సబ్సిడీ ఇస్తున్నాం చేపల ఎగుమతుల్లో ఏపీ మొదటి స్థానంలో ఉంది రాష్ట్రంలో 555 మత్స్యకార గ్రామాలున్నాయి. చేపల ఎగుమతుల్లో మన రాష్ట్రం ముందువరుసలో ఉంది దేశంలో ఉత్పత్తయ్యే మత్స్యసంపదలో 29 శాతం మన రాష్ట్రం నుంచే ఉంటోంది ఆంధ్రప్రదేశ్ నుంచి 32 శాతం మత్స్యసంపద ఎగుమతులు జరుగుతున్నాయి మత్స్యఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది చేపల పెంపకం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలు తినాలన్నారు మనుషుల్లో తెలివితేటలు, పిల్లల మెదడు చురుకుగా పనిచేయాలంటే చేపలు తినాలన్నారు



## ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ లక్ష్మీనారాయణ దారుణ హత్య




**గుంతకల్ అనంతపురం జిల్లా ఏప్రిల్ 27పల్లె వెలుగు ప్రతినిధి** గుంతకల్లోని చిప్పగిరి బ్రిడ్జి వద్ద ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్, ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధ్యక్షుడు లక్ష్మీనారాయణను ఆదివారం దారుణంగా హత్య చేశారు. లక్ష్మీనారాయణ ఇన్నోవా కారులో వెళుతుండగా గుర్తుతెలియని వ్యక్తులు టిప్పర్తో ఢీకొట్టారు. అనంతరం వేట కొడవళ్లతో దారుణంగా నరికి చంపారు. ఈ సంఘటనతో గుంతకల్ పట్టణ ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి వారి సత్యనారాయణ పూజలో పాల్గొన్న:మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 27:** మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి వారి గ ృహంలో సత్యనారాయణ స్వామి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కన్వీనర్ గణేష్, ఎక్స్ జెడ్పిటిసి నరసింహామూర్తి, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప ,మాజీ ఎంపీపీ క ృష?మూర్తి, క్లస్టర్ ఇంచార్జిలు లక్ష్మీ నరసప్ప, రవి, మాజీ సర్పంచ్ విశ్వనాథ్, ప్రసాద్, మంజునాథ్, మడకశిర ఎస్సీ సెల్ అధ్యక్షుడు జై కుమార్, మంజునాథ్, నవీన్, నాగరాజు, హనుమంతరాయి నాయకులు పాల్గొన్నారు. వారికి పూల మాలలు వేసి సత్కరించారు అనంతరం హాజరైన ప్రతి ఒక్కరికి మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి క ృతజ్ఞతలు తెలియజేశారు.



## చౌడేశ్వరి అమ్మవారి ఆలయానికి 1,00,116 వేల చందా

**బనగానపల్లె ఏప్రిల్ 27 పల్లె వెలుగు** నందవరంచౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం ఆలయ అభివ ృద్ధికి కడప జిల్లా ప్రొద్దుటూరు టౌన్ వాస్తవ్యులు కీ.శే గంజి వెంకట సుబ్బన్న, కీ.శే గంజి ఉమాదేవిల కుమారుడు కీ.శే గంజి సుధాకర్ వారి కుటుంబ సభ్యులు. నందవరం ఆలయ అభివ ృద్ధి కొరకు ఆదివారం 1,00,116/- రూ చందాను ఆలయ అభివ ృద్ధి చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షం లో ఆలయ అర్చకులకు అందచేశారు.



## కోర్టు భవనాలను పరిశీలించిన జిల్లా జడ్జి భీమరావు

**పెనుగొండ సత్యసాయి జిల్లా ఏప్రిల్ 27 పల్లె వెలుగు ప్రతినిధి** పెనుకొండ పట్టణంలోని కోర్టు భవనాలను జిల్లా జడ్జి భీమరావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భరేగా స్థానిక ఆర్ అండ్ అతిథి గ ృహంలో ముందుగా జిల్లా జడ్జి భీమ్ రావు కి పెనుకొండ న్యాయమూర్తులు, న్యాయవాదులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జడ్జి కి ఏజీపీ ఎం. భాస్కర్ రెడ్డి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెనుకొండ ఆర్డివో టీ. ఆనంద్ కుమార్, తహసీల్దార్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి నుండి బిజెపి లోకి చేరికలు

## దొడ్డనకేరి గ్రామం నుండి 20 కుటుంబాలు చేరిక పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే . పార్థసారథిగారు ...

**మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి:** ఆదోని మండలం పరిధిలోని దొడ్డనకేరి గ్రామం నుండి ఆదివారం వైసీపీ పార్టీకి చెందిన సుందర్ రాజు మరియు వారి 20 కుటుంబాలు బిజెపి మండల అధ్యక్షులు బి.ఉషారాజ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి గారి సమీక్షంలో పార్టీలోకి చేరారు ఈ సందరరేగా మండల అధ్యక్షులు ఉషా రాజు గారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక నిధులు కేటాయిస్తున్నాం అని కేంద్ర ప్రభుత్వం సంకల్పం గ్రామాల అభివృద్ధి అని వారికి తెలియపరిచారు ఆదోని అభివృద్ధి కోసం డాక్టర్ పార్థసారథి గారు అనుక్షణం కృషి చేస్తున్నారని కొంతమంది అభివృద్ధిని అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో వారికి ప్రజలే బుద్ధి చెబుతారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి భాలముని శేఖర్ ఎస్సీ



విభాగం అధ్యక్షులు బి.రాజు దొడ్డనకేరి గ్రామ బిజెపి నాగరాజు మునిస్వామి గర్జప్ప ఈరప్ప లక్ష్మణ శేఖర్ యాదవ్ దాసప్ప గజేంద్ర నాగప్ప తదితరులు పాల్గొన్నారు..

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పింఛన్ మంజూరు చేయాలి



## ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన కూటమి ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి

**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 27** ముగతి గ్రామంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి మాట్లాడారు. ఈ సందరరేగా ఆయన రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యపు ధోరణిని తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఒక సంవత్సరం పూర్తవుతున్నా, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తీవ్రంగా విఫలమైందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా పింఛన్ లబ్ధిదారుల విషయంలో ప్రభుత్వం కనబరిచిన ఉదాసీనత గమనార్హమని చెప్పారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వ పాలనలో, అర్హతను ప్రమాణంగా తీసుకొని, పార్టీలకతీతంగా 13 లక్షల మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేసిన ఘనతను గుర్తుచేశారు. ప్రతి పేద కుటుంబానికి ఆదరణగా నిలిచిన ఈ పథకం, పేద ప్రజల జీవితాల్లో మేలు కలిగించిందని పేర్కొన్నారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, కొత్తగా ఒక్క పింఛన్ కూడా మంజూరు చేయకుండా, ఇప్పటికే మంజూరైన దాదాపు 1.6 లక్షల పింఛన్లను రద్దు చేయడం వల్ల వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు వంటి లక్షలాది మంది పేద ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా, 24-04-2025న విడుదల చేసిన తాజా సర్కులర్ ద్వారా “%ాజూశీబంవ ్రావఅంఱశీఅ%” పేరుతో కొత్త నిబంధనలు విధించడం ద్వారా అనేక వితంతువులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. భర్త మరణించిన తరువాత మాత్రమే భార్యకు పింఛన్ మంజూరు చేస్తామన్న నిబంధన వలన, ఇప్పటికే భర్తలను కోల్పోయిన అనేక మంది మహిళలు న్యాయం నుంచి దూరమయ్యారని వ్యాఖ్యానించారు.బి అలాగే, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన “సూపర్ సిక్స్” పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, 50 సంవత్సరాలు నిండిన బీసీ పేదులకు ఇచ్చిన పింఛన్ హామీని అమలు చేయకపోవడమే కాకుండా, ఇప్పటికే అర్హత సాధించినవారిని కూడా నిర్లక్ష్యంగా పరిగణించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అనేక వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తమ అర్హతను నిరూపించే ధ్రువీకరణ పత్రాలతో సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తీవ్ర అవమానానికి గురవుతున్నా, ప్రభుత్వం మాత్రం చలనం చూపించడం లేదని వాపోయారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి తక్షణమే పింఛన్ మంజూరు చేయాలి, రద్దు చేసిన 1.6 లక్షల పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలి, “సూపర్ సిక్స్” హామీ ప్రకారం, 50 సంవత్సరాలు నిండిన బీసీ పేదులకు పింఛన్ మంజూరు చేయాలి, “%ాజూశీబంవ ్రావఅంఱశీఅ%” నిబంధనలను సడలించి, అన్ని వితంతువులకు స్వతంత్రంగా పింఛన్ మంజూరు చేయాలి, పింఛన్ మంజూరులో పూర్తి పారదర్శకత పాటించి, రాజకీయ ప్రేరణలను తొలగించాలి. ప్రజల హక్కులను నిర్లక్ష్యం చేస్తూ, హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వ తీరును వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని, ప్రజల హక్కుల సాధన కోసం అవసరమైతే పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమని వీరుపాక్షి రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక మార్గదర్శనంలో త్వరలో ప్రజా ఉద్యమాలు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ప్రజల సంక్షేమం కోసం, వారి హక్కుల సాధన కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండనుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ నాయకులు గణపతి,దాదా,రాజశేఖర్,బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి




## జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి కబర్థి

**కర్నూలు పల్లె వెలుగు....**క్రీడాకారులు కొత్తగా నిర్మించిన రాయల స్పోర్ట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి కబర్థి పేర్కొన్నారు..ఆదివారం మిలిటరీ కాలనీ సమీపంలో రాయల స్పోర్ట్స్ క ను జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి కబర్థి, తెలంగాణ రాష్ట్రం లోని మేడ్చల్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీదేవి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రారంభించారు.. ఈ సందరరేగా జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి మాట్లాడుతూ రాయల స్పోర్ట్స్ ను కర్నూలు లో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాయల స్పోర్ట్స్ ను రాయల్ గా నడిపించాలని, జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు దీనిని సద్వినియో%స్త్రంఎ% చేసుకావాలన్నారు. క్రీడాకారులు నైపుణ్యాన్ని పెంచుకోవడానికి ఇది ఒక మంచి అవకాశం అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రికెట్ ఆటలో బాగా రాణించి కర్నూలు జిల్లాకు మంచి పేరు తేవాలని జడ్జి పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ పై.రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు రాయల స్పోర్ట్స్ క్రికెట్ గ్రౌండ్ ను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

క్రీడాకారులు ఈ స్టేడియం ను వినియోగించుకొని, మంచి నైపుణ్యం సాధించి, క్రికెట్లో రాణించాలన్నారు. ఈ కాంప్లెక్స్ లో స్విమ్మింగ్ పూల్ కూడా నిర్మించి, ఒక స్పోర్ట్స్ కాంప్లెక్స్ గా తయారవ్వడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రక్కనే ఉన్న ఈ స్థలం దాదాపుగా ఐదు ఎకరాల 50 సెంట్లు భూమిని ఎంసి బీచ్పల్లి , వారి సోదరులు మరియు వారి కుటుంబ సభ్యులు ,తెలంగాణ రాష్ట్రం లోని మేడ్చల్, జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీదేవి గారు ఈ స్థలాన్ని రాయల స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు, ఈ కాంప్లెక్స్ ను కర్నూలు జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఈ రాయల స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం వలన క్రికెట్ క్రీడాకారులకు మంచి అవకాశం అని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రికెట్ గేమ్స్ నందు మంచి నైపుణ్యం సంపాదించుకోవాలని ఎస్పీ క్రీడాకారులకు సూచించారు. ఉత్సాహంగా క్రికెట్ ఆడిన కలెక్టర్, ఎస్పీ రాయల స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన అనంతరం, కలెక్టర్, ఎస్పీ క్రికెట్ ఆడారు. ఇరు జట్లకు నాయకత్వం వహించి ఉత్సాహంగా క్రికెట్ ఆడి యువతలో స్ఫూర్తి నింపారు.. క్రికెట్ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ ఆర్డిఓ సందీప్ కుమార్, మున్సిపల్




కమిషనర్ రవీంద్రబాబు,డిఎస్ డివో భూపతి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, లాయర్లు, తదితరులు పాల్గొన్నారు.



# పుష్ప అలంకరణలో అమ్మవారు

## ఆలయ చైర్మన్ తోట రవీంద్ర

**కమలాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 27** పెద్దచెప్పలిలో వెలసిన ఎల్లమ్మ తల్లి తిరునాల మహోత్సవం సందరరేగా ఆదివారం అమ్మవారు పుష్పాలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు తిరుణాల సందరరేగా వివిధ ప్రాంతాలను చూచిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు అమ్మవారి అలంకరణకు రామయ్య అమృతమ్మ జొన్నలగడ్డ రామచంద్రయ్య కుటుంబ సభ్యులు ఆర్థిక సహకారం అందించారు . ఆలయ చైర్మన్ తోట రవీంద్ర ఆధ్వర్యంలో ఉదయం నుంచి రాత్రి వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి అమ్మవారిని పుష్పాలంకరణను



అలంకరించి భక్తులకు దర్శనాన్ని కొనసాగించారు అమ్మవారిని నాదస్వర వాయిద్య కళాకారుల నడుమ, కోలాట నృత్య కార్యక్రమాల నడుమ కనుల పండువగా ఊరేగించారు. గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. రాత్రి 8 గంటలకు నృత్య తరంగిణి శ్రావణ్ బృందం వారిచే కూచిపూడి భరతనాట్యం కార్యక్రమం నిర్వహించారు.

## నిప్పుల వాగును శుభ్రం త్రాగునీటి కోసం మట్టి ఆనకట్టను నిర్మించిన గ్రామ సర్పంచ్



**పాములపాడు ఏప్రిల్ 27 పల్లె వెలుగు :-**పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, కంభం.మోహన్ గౌడ్, గంట.రమేష్, ఆదిరెడ్డి, గంట.మధు సుధాకర్, వై. దానమయ్య, లెనిన్ బాబు,శంకర్ రాములు నాయక్, హుసేన్ తదితరులతో కలిసి కలుషితమైన నిప్పుల వాగును శుభ్రపరచి, పశుపక్షాదుల త్రాగునీటి కోసం మట్టి ఆనకట్టను వేయడం జరిగింది. ఈ సందరరేగా వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ మాట్లాడుతూ నిప్పుల వాగు చెత్తాచెదారం నిండిపోయి కలుషితంగా ఉండేదని, దానిని జెసిబి సహాయంతో తీసివేసి, గ్రామ నాయకులతో కలిసి పశుపక్షాదుల మంచినీటి కొరకు, గ్రామంలోని కుళాయిలకు నీటి నిల్వ కొరకు మట్టి ఆనకట్టను నిర్మించడం జరిగిందన్నారు. ఈ నీళ్ల వలన ఎండలు తీవ్రతరంగా ఉన్న ఈ వేసవికాలంలో నీటి కొరత నిర్మూలించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.



## ఐటీడీఏ అధికారులపై చర్యలు తీసుకోవాలి... లింగాల నాగరాజు



**పాములపాడు ఏప్రిల్ 27 (పల్లె వెలుగు)-** ఐటీడీఏ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిస్టిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు జిల్లా ప్రభుత్వ అధికారులకు డిమాండ్ చేశారు ఈ సందరరేగా జూపాడు బంగ్లా మండలం పారుమంచాల మజార గ్రామమైన సిద్దేశ్వరంలో నివసిస్తున్న చెంచులను ఐటీడీఏలో చేర్చాలని ఐటీడీఏలో లేనందున ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారి దరిచేయడం లేదని డిస్టిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో దాదాపుగా రెండు నెలల కిందట కలెక్టర్ గారి దృష్టికి తీసు కెళ్తే కలెక్టర్ గారు ఐటీడీఏ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఇంతవరకు సిద్దేశ్వరం గ్రామాన్ని ఐటీడీఏ అధికారులు ఎందుకు సందర్శించలేదో సమాధానం చెప్పాలని ఆయన అన్నారు . ఇంత నిర్లక్ష్యం చేస్తున్న ఐటీడీఏ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. సిద్దేశ్వరం చెంచులకు తలదాచుకోవడానికి కూడా గృహాలు లేవని వెంటనే పక్కా గృహాలు నిర్మించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఐటీడీఏ అధికారులు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు లేదంటే ఐటీడీఏ అధికారులపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునే విధంగా చేస్తానని ఆయన అన్నారు

## రాగల 4,5 రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పల్లె వెలుగు** .....వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాగల 4,5 రోజుల్లో జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు..ఉరుములతో కూడిన వర్షం కురిసే సమయంలో పిడుగులు పడే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద, బహిరంగ ప్రదేశాలలో ఉండకూడదని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. పొలాల్లో పనిచేసే రైతులు, బహిరంగ ప్రదేశాల్లో పని చేసేవారు, రైతులు, పశువుల కాపరులు, గొర్రెలు కాపరులు సురక్షిత భవనాల్లోకి వెళ్లాలని కలెక్టర్ సూచించారు. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## మోటార్ సైకిల్ పైన వెళ్తున్న వ్యక్తిని బొలెరో ఢీకొని వ్యక్తి మృతి

**కర్నూలు పల్లె వెలుగు..** కర్నూలు జిల్లా కల్లూరు మండలం అశ్వత్థపురం గ్రామం, షేక్ ఇస్మాయిల్ వయస్సు 50 సంవత్సరాలు సన్నాఫ్ లేట్ ఖాసిమియ్య, గౌండ పని వలన జీవనం. కల్లూరు మండలం పుసులూరు దర్గాకు వెళ్లి తిరిగి తన మనవడితో మోటార్ సైకిల్ పై వస్తుండగా బొల్లవరం గ్రామం దాటి వస్తుండగా కల్వర్ట్ వద్ద బస్తిపాడు గ్రామం వైపు నుండి ఎదురుగా వస్తున్న ఒక బొలరో వాహనం అతివేగంగా వచ్చి మోటార్ సైకిల్ ను ఢీకొనగా ఇస్మాయిల్ తలకు దెబ్బ తగిలి రక్త గాయాలై కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా 25 4 2025 తేదీ తెల్లవారుజామున కోలుకోలేక మృతి చెందారు.



# సాంస్కృతిక కార్యక్రమాలు






(శ్రీశైల దేవస్థానం, (శ్రీశైలం27(పల్లె వెలుగు)దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (27.04.2025) శ్రీ సౌఖ్య న ృత్యకళా నికేతన్, హైదరాబాద్ వారిచే సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ న ృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, శివతాండవం, భో... శంభో, శివ శివ శంకరా, నమ:శివాయతే, కాలభైరవాష్టకం, తదితర గీతాలకు, అష్టకాలకు వర్షిణి, తేజు, ప్రియ, శోభారాణి, పౌర?మి,

గౌరి, మౌనిక, కీర్తి, ఇందిర, సుధారాణి, అద్వైత, చక్రిక, మన్విత తదితరులు న ృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# జర్నలిస్టులకు మేలు జరిగేది టీయూడబ్ల్యూజే తోనే

### -యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ

మల్కాజిగిరి పల్లె వెలుగు 27: జర్నలిస్టుల పక్షపాతిగా నిలబడి, వారి సంక్షేమం కోసం నిస్వార్థంగా పోరాడే శక్తి కేవలం తమ సంఘానికే ఉందని, గత 65 యేండ్ల నుండి జర్నలిస్టులకు మేలు చేస్తుండడం వల్లే ఈ సంఘాన్ని విశ్వసిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే-ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ స్పష్టం చేశారు. శనివారం నాడు మల్కాజ్ గిరిలోని పద్మావతి ఫంక్షన్ హాలులో, టీయూడబ్ల్యూజే-ఐజేయు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజ్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులు పొందుతున్న సౌకర్యాలన్నీ ఉమ్మడి రాష్ట్రంలో తమ సంఘం సాధించినవేనని, గత పదేళ్ల కాలంలో జర్నలిస్టులకు ఆశించిన ప్రయోజనాలేమి లేవని విరాహత్ విచారం వ్యక్తం చేశారు. ఓ వైపు మీడియా సంస్థలకు బాసటగా నిలిచి, మీడియా స్వేఛను పరిరక్షిస్తూనే, మరోవైపు జర్నలిస్టుల గొంతుకగా నిలబడి, వారి హక్కుల సాధనకై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. నాటి నుండి నేటి వరకు తమ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేయలేదని, ఏ ప్రభుత్వానికి వత్తాసు పలకలేదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడుతుందన్నారు. నేడు ప్రజల్లో మీడియా పట్ల విశ్వాసం సన్నగిల్లిపోవడానికి కారణాలను విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిపై తమ సంఘం ప్రత్యేక ద ృష్టి సారించినట్లు విరాహత్ స్పష్టం చేశారు. పవిత్రమైన జర్నలిజం వ ృత్తిని అపవిత్రం చేసే శక్తులకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. యూనియన్ రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, విలువలతో కూడిన జర్నలిజాన్ని తమ సంఘం ప్రోత్సహిస్తుందని చెప్పారు. తమ సంఘానికి ఉన్న సుదీర్ఘ పోరాటాల చరిత్ర, హక్కుల సాధనతోనే రాష్ట్రంలో వేలాది జర్నలిస్టుల విశ్వాసాన్ని, అదరాభిమానాల్ని చూరగొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి, కోశాధికారి కోశాధికారి బి.భిక్షపతి, సహాయ కార్యదర్శి వెంకటేష్, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాల్ రాజు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు బాలాజీ, చావ శంకర్, రాజేశ్వర్ రెడ్డి, తేజ, రమణారెడ్డి, జానకి రామ్, పవన్, హరిక్రిష?, మహేష్, సుబ్బారావు, రాజేష్, కుమ్మరి రాజు, మనోహర్, క ృష? మూర్తి, నాగరాజు, ప్రభాకర్, ఉదయశ్రీ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



**పలువురు టీయూడబ్ల్యూజేలో చేరిక** టీయూడబ్ల్యూజే-ఐజేయు సంఘం కార్యకలాపాలకు ఆకర్షితులైన మల్కాజిగిరికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు శనివారం 143 సంఘానికి రాజీనామా చేసి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సమక్షంలో టీయూడబ్ల్యూజే-ఐజేయూలో చేరారు. 143 సంఘం జిల్లా నాయకులు సునీల్ రెడ్డి, లవ కుమార్, విశాల్ యాదవ్, శివ కుమార్, మండే సురేష్, సంగమేశ్వర్, రెహ్మాన్, శ్రీకాంత్ లతో పాటు పలువురు జర్నలిస్టులు ఆ సంఘానికి రాజీనామా చేసి టీయూడబ్ల్యూజే-ఐజేయు సభ్యత్వం తీసుకున్నారు.

# యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాల లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి

### స్కిల్ ఇండియా శిక్షణ ధ్రువ పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు



రావులపాలెం చీఫ్ బ్యూరో ఏప్రిల్ 28 పల్లె వెలుగు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు,ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన స్కిల్ ఇండియా సౌజన్యంతో రావులపాలెం బాయ్స్ హైస్కూల్ లో నిర్వహించిన సౌర విద్యుత్ వినియోగ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్,ఎంపీ హరీష్ మదూర్ లతో కలిసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు.శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు శిక్షణా ధ్రువ పత్రాలను మరియు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.వివిధ పథకాల ద్వారా యువతకు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగాలు కల్పిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు సంజీవ్,ఆకుల రామక ృష?,కె వి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తమ్మడపల్లె గ్రామ సర్పంచ్ సాలమ్మ మృతి.

మహానంది ఏప్రిల్ 27 పల్లె వెలుగు:- మహానంది మండలం తమడపల్లె గ్రామ సర్పంచి చాబోలు సాలమ్మ (75) అనారోగ్యంతో మ ృతి చెందారు.కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ,కోలుకోలేక ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈమె మ ృతిపట్ల జడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి,మహానంది దేవస్థానం మాజీ చైర్మన్ కొమ్మా మహేశ్వరరెడ్డి,తదితరులు సంతాపాన్ని,సానుభూతిని తెలిపారు.



# మా హక్కుల కోసం ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా...?

### విజయవాడలో బీసీ నేత కేసన శంకర్రావు గారు అరెస్ట్ అప్రజాస్వామికం
### బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు డిఎం ఓబులేసు యాదవ్ ఖండన




కడప పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 27 ఈ సందరరేగా %చీణూ% కూటమి %దీజ%లకు రక్షణ చట్టం కల్పిస్తానని మేనిఫెస్టోలో చేర్చింది బీసీలకు రక్షణ చట్టం కల్పించాలని,%ూదీజ% కుల జన గణన వెంటనే చేపట్టాలని, 33% మహిళా రిజర్వేషన్లు బీసీ మహిళలు వాటి తేల్చాలని ఈరోజు విజయవాడలో శాంతియుతంగా మహార్యాలీ కార్యక్రమం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు గారిని అత్యంత దుర్మార్గంగా అరెస్టు చేయటం హేయమైన చర్య అని బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు డిఎం ఓబులేసు యాదవ్ ఖండించారు ఈ సందరరేగా రాష్ట్ర అధ్యక్షులు డిఎం ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం %ూదీజ% కులగణన చేసి బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తుంటే ఆంధ్రప్రదేశ్లో బీసీలకు పరిస్థితి ఏంటి అని ఆయన ప్రశ్నించారు తక్షణమే కూటమి ప్రభుత్వం బీసీల జనాభా సంఖ్యలు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు 78 సంవత్సరాలు గడుస్తున్నా బీసీలకు కులంకాలను చేయకపోవడంలో అంతరమేమిటని ప్రశ్నించారు కుల గణన జరిగితేనే ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా రాజకీయపరంగా అన్ని రకాలుగా అభివ ృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు

## గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి



మహానంది ఏప్రిల్ 27పల్లె వెలుగు:- గ్రామాల్లో కక్షలు కార్పణ్యాలు వీడి ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జీవించాలని మహానంది ఎస్సై ఎన్ రామ్మోహన్ రెడ్డి సూచించారు.ఆదివారం మహానంది పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి పలు సూచన చేశారు.గ్రామాల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.జీవితంలో మార్పులు తెచ్చుకొని ప్రశాంత వాతావరణంలో జీవించాలన్నారు.నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మౌలాలి,మహానంది పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన దారునికి హెల్మెట్ తప్పనిసరి

### ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు



సిద్ధవటం పల్లె వెలుగు ఏప్రిల్ 27 కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట చెక్పోస్ట్ వద్ద ఆదివారం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు వాహనాలను విస్త ృత తనిఖీలు చేపట్టారు ఈ సందరరేగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ధ ధరించాలని అన్నారు అతివేగం ప్రమాదకరమని ప్రతి వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆయన అన్నారు ప్రతి వాహనదారుడికి డ్రైవింగ్ లైసెన్స్ వాహన పత్రాలు ఉండాలని ట్రాఫిక్ రూల్స్ అధికమించి వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు తప్పని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

కడప చీఫ్ బ్యూరో ఏప్రిల్ 28 పల్లె వెలుగు వేసవికాలం ఎండల ద ృష్ట్యా ఈ ఏప్రిల్ 28 వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, 9.30 నుండి 10.30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ శ్రీ ఆమరయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏప్రిల్ 28వ తేది సోమవారం ఉదయం 9 గంటల నుండి 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం, 9.30 నుండి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు డిప్యూటీ కమిషనర్ శ్రీ ఆమరయ్య తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## బిఆర్ఎస్ సభకు బయలుదేరిన నాయకులు మహేష్ యాదవ్



వెల్దండ,ఏప్రిల్, 28(పల్లె వెలుగు కడ్తాల్ మండల పరిధిలోని ఎక్వాయిపల్లి గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ జెండాను జెనిగల మహేష్ యాదవ్ ఆవిష్క రించారు,బీఆర్ఎస్ పార్టీ ఏర్పాడీ 25 సంవ త్సరాలు పూర్తి చేసుకున్న సందరరేగా జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందరరేగా బీఆర్ఎస్ నాయకులు మహేష్ యాదవ్ మాట్లాడుతూ వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభకు గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్తు న్నామని అన్నారు,అలాగే 25వ వసంతంలోకి టిఆర్ఎస్ పార్టీ అడుగు పెడుతున్న సందరరేగా బిఆర్ఎస్ సభతో 15 రోజులుగా రాష్ట్రంలో పండుగ వాతావరణం ఏర్పడిందని అన్నారు, కెసిఆర్ ప్రసంగం వినేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఉన్నారని సందరరేగా తెలిపారు,అలాగే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో మండలంలోని ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు లక్ష్మణ్,ఆంజనేయులు,రాకేష్ చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు

## కారముంగిలో కొనసాగుతున్న సిసి రోడ్డు పనులు



నాగల్ గిద్ద మండలం ఏప్రిల్/27/ పల్లె వెలుగు నాగల్ గిద్ద మండలం కారముంగిలో కొనసాగుతున్న సిసి రోడ్ నిర్మాణ పనులు ద ృశ్యం మండల పరిధిలోని కారముంగి గ్రామంలో ఆదివారం సిసిరోడ్ నిర్మాణ పనులను ముమ్మరంగ కొనసాగుతున్నాయి. ఈ సందరరేగా ఈ నిర్మాణ పనులను ఎన్ఆర్ఈ జిఎస్ పథకం కింద 5 లక్షలు రూపాయలతో నిర్మాణం పనులనుచేపడుతున్నారు.. ఈ కార్యక్రమంలో గడ్డే విజయ్ కుమార్ నర్సింగ్ పటేల్ పాల్గొన్నారు

## ఆవోపా మహిళా విభాగ్ ఆధ్వర్యంలో తోపుడు బండి పంపిణీ




ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 28 పల్లె వెలుగు ఆవోపా మహిళా విభాగ్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య వితంతు మహిళకు జీవనోపాధి కొరకై 10 వేల రూపాయలు విలువచేసే చెక్క తోపుడు బండిని అందజేశారు ఆవోపా మహిళా విభాగ అధ్యక్షురాలు కసెట్టి సుజాత అత్తగారైన కసెట్టి రామలక్ష్మమ్మ వర్ధంతి సందరరేగా శాశ్వత నిధి ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు కసెట్టి సుజాత ఆవోప మహిళా విభాగ్ శాశ్వత నిధికి 50 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది దీనిపై వచ్చే వడ్డీని వారికి అందజేశారు. ఈ సందరరేగా అధ్యక్షురాలు కసెట్టి సుజాత మాట్లాడుతూ నాగమణికి తన జీవనోపాధికి ఉపయోగపడే చెక్క తోపుడు బండిని అందజేసి తగిన సహాయం చేయవలసిందిగా కోరారని తమ అత్తగారి జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు ఆవోపా మహిళా కోశాధికారి సునంద జాయింట్ సెక్రెటరీ లగిశెట్టి లలిత చాటకొండ,మాడిశెట్టి నాగలక్ష్మి తదితరులు హాజరయ్యారు

# కళ్ళల్లో అంతులేని ఆత్మవిశ్వాసం

ఒకరోజు ఒక అమ్మాయి తన తండ్రి దగ్గరకి వచ్చింది, నాన్నా..! నేను ఈ కష్టాలు పడలేను. నాకు జీవితం అంటేనే విసుగేస్తోంది. నాకే ఇన్ని కష్టాలు రావాలా..? " అంటూ తన బాధలను చెప్పుకుంటూ వెక్కి వెక్కి ఏడవడం మొదలుపెట్టింది. తండ్రి మౌనంగా విన్నాడు. ఏమీ మాట్లాడలేదు. చిన్నగా నవ్వుకుంటూ వంటింట్లోకి నడిచాడు.

గ్యాస్ పొయ్యి మీదున్న - మూడు బర్నర్ల మీద మూడు గిన్నెలు పెట్టాడు. వాటిల్లో నీళ్ళు పోసి ఒకదానిలో బంగాళా దుంపలు ( ఆలుగడ్డలు), మరొకదానిలో కోడిగుడ్లు, ఇంకో గిన్నెలో కాఫీగింజలు వేశాడు. తండ్రి తనతో అలా నిర్లక్ష్యముగా ఉండి, ఏమీ మాట్లాడకుండా చేస్తున్న పని మీద కోపం వస్తున్నా - అలాగే చూడసాగింది ఆ అమ్మాయి. అలా 20 నిముషాలు మరిగించాక - స్టవ్ ని కట్టేసి, ఆ గిన్నెలను దింపి, వాటిని కూతురు ముందు పెట్టి ఏమి జరిగిందో పరిశీలించి చెప్పమన్నాడు. నాన్న ' అలా ఎందుకు చేసాడా పని..' అని అయోమయముగా ఉన్న ఆ కూతురు వాటిని పరిశీలించాక అంది, " ఏముందీ..! దుంపలు మెత్తబడ్డాయి. కోడిగుడ్డు గట్టిపడింది. కాఫీ డికాషన్ వచ్చింది. అయినా ఇదంతా నన్ను ఎందుకు అడుగుతున్నావు నాన్నా?.. " అంది. అప్పుడు ఆ తండ్రి చిన్నగా నవ్వి, " ఆ మూడింటికీ ఒకే రకమైన ప్రతికూలత ఎదురయ్యింది. అంటే ఒకేలా ఒకే రకమైన గిన్నెల్లో, అదే గ్యాస్ వేడినీ, వేడి నీటినీ చవిచూశాయి. కానీ, ఒక్కొక్కటి ఒక్కొక్క రకంగా స్పందించాయి అని గమనించావా? మామూలుగా గట్టిగా ఉండే దుంపలు ఇప్పుడు మెత్తబడ్డాయి. చితికిపోయే గుడ్డు గట్టిపడింది. గట్టిగా ఉండే కాఫీ గింజలు మెత్తపడి, వాటిలోని రసాన్ని ఊరించి,

**నీటిరంగునే మార్చింది.. అవునా..!!**

ఇప్పుడు చెప్పు.. వీటిల్లో - నీవు ఎలా ఉండాలి అనుకుంటున్నావు? మెత్తబడిపోతావా..? ( ఇప్పుడు నీవున్న స్థితి అదే.. ) గట్టిపడిపోతావా..? పరిస్థితులను మారుస్తావా...? ఇక్కడ నీదే ఎంపిక, దానిమీదే ఇందాక నీవడిగిన ప్రశ్నకి సమాధానం ఉంది.." అన్నాడు. ఆ అమ్మాయి మొఖంలో ఏదో తెలీని వెలుగు. కన్నీళ్ళు ఆగిపోయాయి. బాధలేదు. దాని బదులుగా ఆ కళ్ళల్లో అంతులేని ఆత్మవిశ్వాసం కనిపించింది.. " నాన్నా! యూ ఆర్ మై రియల్ హీరో.. మెంటార్.. ఎవర్ అండ్ ఫరెవర్.." క ృతజ్ఞతాభావంతో అంది.

పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

# పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిందికే పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## విజయవంతంగా 55వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం..

నంద్యాల జిల్లా ::సంజామల ప్రతినిధి:: ఏప్రిల్ 27 పల్లె వెలుగు:) పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న ఆశయంతోనే పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆద్వర్యంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి పేర్కొన్నారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 55వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన ఊరికి సేవ చేస్తున్న డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి సేవలు అభినందనీయమనీ అన్నారు. పెద్ద ప్రజల కోసం






అహర్నిశలు పాటుపడుతున్నారని తెలిపారు. ఇందులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మించి మెగా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తూ తనకు జన్మ ఇచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమేనని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తమ సొంత ఖర్చులతో ఉచితంగా భోజన వసతిని కల్పిస్తూ మంగపల్లె గ్రామంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఆయన చేస్తున్న సేవలే మాకు శ్రీరామరక్ష అన్నారు. 55వ మెగా వైద్య శిబిరంలో 1200 మంది రోగులకు ఉచితంగా

మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్, షేక్షావలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి , ముక్కు , గొంతుకు సంబందించిన జబ్బులకు , దంతవ్యాదులు, చర్మవ్యాదులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.

# ఘనంగా బండలాగుడు పోటీలు



ఒంటిమిట్ట పల్లె వెలుగు: ప్రతినిధి ఏప్రిల్ 27 మండలంలోని కుడములూరు బెస్తపల్లి అంకాలమ్మ తిరుణాల భాగంగా ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణ నిర్వహించారు సాయంత్రం బండలాగుడు పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి విచ్చేసి బండలాగుడు పోటీలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో5 జతలు పాల్గొన్నాయి లింగారెడ్డి. శ్రీకాంత్ రెడ్డి రాజూవారిపేట గ్రామం చాపాడు మండలం కడప జిల్లా జత 1847.2 అడుగుల దూరాన్ని లాగే ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నాయి మార్తల. వెంకట సుబ్బారెడ్డి రంగసాయిపల్లె, ప్రొద్దుటూరు మండలం, కడప జిల్లా జత 1811.6 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్నాయి బెస్త. శ్రీరాములు వరదాయపల్లె, పెద్ద పప్పూరు మండలం, అనంతపురం జిల్లా జత 1684.7 అడుగుల దూరాన్ని లాగి తృతీయ బహుమతి గెలుపొందాయి పసుపులేటి. రమణయ్య గాజులపేట గ్రామం,వేంపల్లి మండలం, కడప జిల్లా జత 1414.4 అడుగుల దూరాన్ని లాగి నాలుగవ బహుమతి కైవసం చేసుకున్నాయి మూలే. సూరారెడ్డి పోతిరెడ్డిపల్లె, మైదుకూరు మండలం, కడప జిల్లా జత 640.7 అడుగుల దూరాన్ని లాగి 5వ స్థానంలో నిలిచాయి ఈ కార్యక్రమంలో మామిడి కృషా?రెడ్డి, నరసింహారెడ్డి కూండ్ల ఓబుల్ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శివారెడ్డి పాటూరు సుబ్బారెడ్డి, దశరథ రామిరెడ్డి, శివ నారాయణ, నాగార్జున, హరి ప్రసాద్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# సత్సంగం విశిష్టత!

మంత్రాలయం ఏప్రిల్ పల్లె వెలుగు: ప్రతినిధి) యశోదమ్మ ఎవరు..? ఉజ్జయినీ పట్టణమును చంద్రసేనుడు అనే రాజు పాలించేవాడు.అతని మిత్రుడు మణిభద్రుడు. ఇతను శివునిచే అనుగ్రహింప బడి 'చింతామణి'నిపొందాడు. ఇది చాల విలువైనదని తెలిసిన కొంతమంది రాజులు దాడికి సిద్ధమైనారు .అదే సమయంలో వీరిద్దరు ప్రదోష కాలం లో శివార్చన చేస్తూ ఉన్నారు. ప్రభావితులైన యాదవ కులానికి చెందిన చిన్నపిల్లలు కుడా ప్రదోష కాలమందు ఎవరి ఇంటి ముందు వారు అలాగే పూజ చేస్తూ ఉన్నారు.అది శనివారము మరియు త్రయోదశి శివునకు అత్యంత ప్రీతీపాత్రమైనరోజు పిల్లలందరూ శ్రద్దగా పూలతో, ఆకులతో పూజ చేస్తున్నారు. వారి తల్లులు భోజనములకు పిల్లలను ఇంటిలోకి లాక్కుపోయె ప్రయత్నం చేస్తున్నారు. అందులో ఒకని తల్లి బలవంతంగా ఆపూజ నుండి వానిని లేపి, పూజసామగ్రి లాగివేసే ప్రయత్నము చెయ్యగా సంస్కార బలముచే ఆబాలుని మనస్సు బాగా వికలమై పరమాత్మ కు చేసే పూజ విగ్నమైపోయిందని బాధపడి ఆత్మహత్యా ప్రయత్నం చెయ్యగా శివుడు ప్రత్యక్షమై నీభక్తి చాలా గొప్పది. ఎట్టి వరము కావలెనో కోరుకోమని అనగా కేవలము క్షమించమని మాత్రమే ఆ పిల్లవాడు కోరుకున్నందుకు శివుడు సంతోషించి. నీవు ఈజన్మ తర్వాత నాసన్నిధిని పొందుతావు నీ తల్లి తెలియక తప్పు చేసినా శనివారము , త్రయోదశి నాడు నా పూజ చూసినందుకు గాను తర్వాత జన్మమందు విషు? మాతగా జన్మిస్తుంది అని వరం ఇచ్చినాడు. ఇక అక్కడ ఉన్న శివలింగము ధగ ధగ మేరవనారభించింది ఆచింతామణి కోసం దండ యాత్రకు సిద్ధమైన రాజులు రాజ్యంలోకి ప్రవేశించగానే శివలింగమును చూసి ఆశ్చర్యపోయి , భయపడి యుద్ధము చెయ్యాలన్న ఆలోచన విరమించి వెళ్లి చంద్రసేన , మణిభద్రులను కలిసారు.

వారిద్దరు కుడా జరిగింది తెలుసుకుని ఆ గోపబాలుని ఇంటికి వచ్చి ఆపిల్లవానికి గోపాధిపత్యము. కానుకలు ఇచ్చి వెళ్ళినారు. ఆగోపబాలుని తల్లి తన మరుజన్మలో యశోదగా జన్మించింది. ఇలాంటి వృత్తాంతాలతో మనము అర్థం చేసుకో వలసినది ఒకటి ఉన్నది. ప్రాప్తి అనేది చాల గొప్ప విషయము. ఈరోజు చేసిన మంచి కార్యమునకు మరి కొద్ది నిమిషాల్లో ఫలితమేదని అడిగే రోజులు ఇవి, కాని ప్రాప్తి అలా సంప్రాప్తించదు, కొంతమందిని చూసినప్పుడు జనులు ఎన్ని పూజలు చేసారో అంత మంచి సంతానము కలిగింది అని అనుకుంటారు, ఎట్లాంటి విశేష కర్మలు చేశారో వారికి అంత సంపద కలిగింది అని అనుకుంటూ ఉంటారు. కర్మ నీతో ప్రయాణం చేస్తూనే ఉంటుంది దానికి తగిన ఫలితాన్ని నీకు అందివ్వడానికి సిద్ధంగా ఉంటుంది. మామిడి పండు తిన్నప్పుడు ,అరటి పండు త్రేన్పులు వస్తాయా. రావు , చెడు కర్మలు చేసినప్పుడు చెడు ఫలితాలు మాత్రమే వస్తాయి మరోటి వచ్చే అవకాశము లేనే లేదు అని గమనించాలి. ఒక వ్యక్తి ఒక ఇబ్బందితో బాధపడుతూ ఉన్నాడు అంటే తప్పక వాని జన్మసంస్కారంలో ఆ ఇబ్బందికి తగిన పాపకర్మము నిమిడీకృతమై ఉన్నదని అర్థం చేస్కోవాలి అయితే జన్మాంతర విషయాలు అందరు చెప్పలేరు చాల తపోశక్తికావాలి. అలాంటి వారు చాలా అరుదుగా కనపడుతూ ఉంటారు. మహాభారతంలో ద్రౌపది పాండవులను వివాహము చేసుకోవలసి వచ్చినప్పుడు ద్రుపద రాజు ధర్మ సందేహంలో పడి ఇబ్బంది పడుతుంటే వ్యాసుల వారు పాండవుల మరియు ద్రౌపది ల పూర్వ జన్మ వృత్తాంతాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు . జన్మాంతర కారణములను ద్రుపద రాజుకు చెప్పి ఒప్పించారు. ఇప్పుడు మనము పైన చెప్పుకున్న యశోదమ్మ పూర్వవృత్తాంతం దత్త-అవతారులు శ్రీపాదవల్లభులు భక్తురాలైన అంబికకు చెప్పారు. కాబట్టి మంచి పనులు చేస్తూ జీవనం కొనసాగించాలి. అయితే పూర్వజన్మలో చేసిన పాపము ఫలితంగా వచ్చిన ఇబ్బందిని కొంత తగ్గించడానికి కొన్ని సాధనాలు , పూజలు , శాంతులు మనకు శాస్త్రాల్లో ఉన్నవి ..

# పోలీసుల విస్తృత తనిఖీలు

గురుగుచింతపల్లి అనంతపురం జిల్లా ఏప్రిల్ 27 పల్లె వెలుగు: ప్రతినిధి

పుట్లూరు మండలంలో పోలీసులు ఆదివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్ఐ వెంకట నరసింహ మండల పరిధిలోని గరుగుచింతలపల్లిలో తన సిబ్బందితో కలిసి అనుమానితుల ఇళ్లను తనిఖీ చేశారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలే తప్ప ఘర్షణ జోలికి వెళ్లకూడదని సూచించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఆరా తీశారు. పోలీసులకు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.




## అంగరంగ వైభవంగా బెస్తపల్లి అంకాలమ్మ తిరుణాల బండ పందెం పోటీలు



ఒంటిమిట్ట పల్లె వెలుగు: ప్రతినిధి ఏప్రిల్ 27 ఒంటిమిట్ట మండల పరిధిలోని బెస్తపల్లి లో వెలసిన శ్రీ శ్రీ అంకాలమ్మ తల్లి తిరుణాల మహోత్సవాన్ని నల్లయ్య కుమారులు పొట్టి రమణ, శ్రీను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి పెద్ద సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పశువులను సమర్పించి తమ మొక్కలను తీర్చుకున్నారు. నల్లయ్య కుమారులు పొట్టి రమణ, శ్రీను అమ్మవారి దర్శనార్థం వచ్చిన భక్తులకు తమ ఇంటి వద్ద, ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. భక్తుల దాహార్తిని తీర్చడం కోసం మజ్జిగ ప్యాకెట్లు, మంచినీళ్ల ప్యాకెట్లను అందజేశారు.. తిరుణాల సందర్భంగా బెస్తపల్లి గ్రామం రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారి దర్శనార్థం వచ్చిన భక్తులు అమ్మవారి ఆలయానికి ఎదురుగా ఉన్న సోమశిల వెనుక జలాలలో కాసేపు సేద తీర్చుకున్నారు. బోటు విహారాన్ని చేశారు. మధ్యాహ్నం నిర్వహించిన బటలాగుడు పోటీలు బసవతరంగా కొనసాగాయి. ఐదు జతల ఎద్దులు పోటీలలో పాల్గొన్నాయి. విజేతలకు బహుమతులను ప్రధానం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.



## కులమతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలి : రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం.

### లక్ష్మాపురంలో కార్డెన్ సర్చ్.
### అమాస్పద ఇళ్లల్లో సోదా చేపట్టిన ఎస్ఐలు ఓబులేష్, చంద్రశేఖర్.




నందికొట్కూరు ఏప్రిల్ 27( పల్లె వెలుగు: గ్రామాల్లో నివసించే ప్రజలు కులమతాలకు అతీతంగా సోదర భావంతో కలిసిమెలిసి ఈర్ష ద్వేషాలకు లోను కాకుండా ప్రశాంతమైన జీవనాన్ని గడపాలని రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం ప్రజలకు సూచించారు. ఆదివారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పగిడ్యాల మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో రూరల్ సిఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఎస్సైలు ఓబులేష్, చంద్రశేఖర్ తమ సిబ్బందితో కార్డెన్ సెర్చ్ చేపట్టారు. అనుమానాస్పద ఇళ్లల్లో సోదాలు నిర్వహిస్తూ రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు.అనంతరం గ్రామంలోనే కూడలి నందు సీఐ సుబ్రహ్మణ్యం ప్రజలకు గ్రామాల ప్రశాంతతపై, శాంతిభద్రతలపై, ఆన్లైన్ మోసాలు, దొంగతనాల నివారణ జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎవరైనా గ్రామంలోని శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తూ గొడవలకు పాల్పడుతూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే అలాంటి వారి కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రముఖ గాయని జానకి జన్మదిన వేడుకలు




అనంతపురం అర్బన్ ఏప్రిల్ 27 పల్లె వెలుగు: ప్రతినిధి అనంతపురం పట్టణం హౌసింగ్ బోర్డు లోని రాజీవ్ చిల్డ్రన్స్ పార్క్ నందు సాయంత్రం 7 గంటలకు పద్మశ్రీ ఘంటసాల విగ్రహ ప్రాంగణంలో జానకి జన్మదినం కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పద్మశ్రీ బాలసుబ్రమణ్యం కల్చరల్ అసోసియేషన్ గుత్తి వారి ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి పాటల కార్యక్రమం జరిగింది.

# చారిత్రక ప్రాశస్తి కల్గిన గ్రామం రాంపురం



**-నేటికీ పూజలందుకుంటున్న శ్రీరాముడు ప్రతిష్ఠించిన శివలింగం**

**-సంక్రాంతి కనుమరోజు రెడ్డి సోదరుల నేతృత్వంలో రథోత్సవం.**

మంత్రాలయం ఏప్రిల్ 27 పల్లె వెలుగు (ప్రతినిధి) మంత్రాలయం మండల పరిధిలోని రాంపురం చారిత్రక ప్రశస్తి కల్గిన గ్రామం. త్రేతాయుగంలో శ్రీరాముడు అప్పటి దండకారణ్య ప్రాంతమైన తుంగభద్ర నదీ తీరంలో వస్తూ సీతాన్వేషణలో భాగంగా ఓగ్రామానికి చేరుకున్నారు. అక్కడి సమీపంలోని తుంగభద్ర నదీతీరంలో పరమేశ్వరుని పూజ చేయటానికి సంకల్పించినట్లు తెలుస్తోంది. నది ఒడ్డున శివలింగాన్ని ప్రతిష్టించి పూజలు చేశారని పురాణాలు పేర్కొంటున్నాయి. అలా శ్రీరామచంద్రుడు ప్రతిష్ఠించి పూజలు చేసిన శివలింగం శ్రీరామలింగేశ్వరుడుగా వాసిగాంచింది. రాముడు నడయాడిన ఆగ్రామం కాలక్రమేణా రాంపురం అన్న పేరున స్థిరపడింది. అనంతరం రామాపురం రాంపురంగా రూపాంతరం చెందిందని రాంపురంలోని వయోవృద్ధులు పేర్కొంటున్నారు. చారిత్రక విశిష్టత:- రాంపురం గ్రామవయోవృద్ధుల కథనాల మేరకు... రెడ్డి సోదరుల పూర్వీకులు వెంకమ్మ హయాంలో వీరికి పశుసంపద అధికంగా ఉండేదట. ఆ పశువులలో ఒక ఆవు సరిగా పాలు ఇవ్వడం లేదని వెంకమ్మ పశువుల కాపరిని మందలించింది. దీంతో మరుసటి రోజున పశువులు మేపడానికి వెళ్ళిన పాలివ్వని ఆ ఆవునే గమనించడం మొదలు పెట్టాడు. సాయం సమయంలో గడ్డి మేస్తున్న సదరు ఆవు ఉన్నట్టుండి మంద నుంచి జారుకోవడం గమనించిన పశువుల కాపరి అనుసరిస్తూ వెళ్ళడం జరిగింది. అడవిలో ఒక చోట ఒక పుట్టపై ఆవు నిలబడి పాలధారలను పుట్టలోకి కురిపిస్తుండటం చూసిన పశువులకాపరి ఆశ్చర్యచకితుడై జరిగిన విషయాన్ని యజమానురాలు వెంమ్మకు వివరించాడు. ఇది విన్న వెంకమ్మ తన బంధువైన శివరామిరెడ్డితో కలిసి అడవిలోని పుట్ట సమీపానికి చేరుకొని పుట్టను తవ్వించారు. పుట్టనుంచి శివలింగం బయటపడింది. పుట్టను తవ్వుతున్నపుడు గుణపం దెబ్బతాకడంతో శివలింగం నొక్కు పడింది. ఆ నొక్కు ఇప్పటికీ లింగంపై కనిపిస్తుంది. అలా పుట్టనుంచి దొరికిన శివలింగానికి ఆలయం నిర్మించి పూజలు చేయడం ప్రారంభించారు. అలా అనువంశికంగా వస్తున్న ఆచారాన్ని వెంకమ్మ కటుంబ సభ్యులైన రాంపురం రెడ్డి సోదరులు కొనసాగిస్తూ వస్తున్నారు. శ్రీరామలింగేశ్వర స్వామి రథోత్సవాన్ని సంక్రాంతి మరుసటి రోజు కనుమ(కరి)



పండగనాడు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కన్నుల పండుగలా శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో దేవతారాధన, గోపుర కలశం ప్రతిష్టించి అన్న సంతర్పన చేయడం జరుగుతోంది. దేవతా మూర్తుల ఊరేగింపు నిర్వహించి తుంగాతీరంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తారు. సంక్రాంతి రోజును పురష్కరించుకొని పుష్యకాల ముహూర్తంలో ఆది దంపతులైన పార్వతీ పరమేశ్వరులకు వేదపండితులు వేదమంత్రోచ్ఛారేణ నడమ ఆదిదంపతుల మాంగళ్య ధారణ నిర్వహించ బడుతుంది. కనుమ పండుగ సందర్భంగా రాంపురం రెడ్డి సోదరుల నేతృత్వంలో సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల మధ్య అభిమానుల కోలాహలం మధ్య మంగళవాయిధ్యాల నడుమ మహా రథోత్సవం వైభవంగా జరుగుతుంది. రథోత్సవంలో పలువురు రాజకీయ నాయకులు, రాంపురం రెడ్డి సోదరుల అభిమానులు పాల్గొంటారు. మంత్రాలయం నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి రెడ్డి సోదరుల అభిమానులు తండోప తండాలుగా రాంపురంకు వస్తుండటంతో ఆగ్రామం జనసందోహంతో కిటకిటలాడుతుంది.

## నూజివీడు వాసులకు మెరుగైన రవాణా సౌకర్యాలు

**అందుబాటులోకి 19 కొత్త లగ్జరీ బస్సులు**

**రద్దీ రూట్లలో అదనంగా బస్సు సర్వీసులు**

**తీరిన దశాబ్దాల సమస్య**



ఏలూరు/నూజివీడు, చీఫ్ బ్యూరో ఏప్రిల్, 27 : పల్లె వెలుగు ఒకప్పుడు నూజివీడు నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లాలంటే అక్కడి ప్రజలు ఎంతో శ్రమకోర్చేవారు. ప్రయాణ సమయానికి సరైన వాహనాలు లేకపోవడం, ఆర్టీసీ బస్సులలో ప్రయాణీకుల రద్దీ, తదితర కారణాలతో నూజివీడు నుండి బస్సు ప్రయాణమంటే ప్రజలకు అదో బాధా ప్రయాణం. ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతి కి వెళ్లేందుకు నూజివీడు సరైన రవాణా సౌకర్యం లేదు. ముఖ్యంగా ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించడంలో భాగంగా ఆర్టీసీ బస్సులలో ప్రజలు సౌకర్యవంతమైన ప్రయాణం సాగేందుకు పలు మార్గాలలో బస్సు సర్వీసులు పెంచడమే కాక, ప్రయాణీకులకు 19 కొత్త బస్సులను అందుబాటులోనికి తీసుకువచ్చి, ప్రజలకు సుఖవంతమైన ప్రయాణాన్ని సులభతరం చేశారు. మంత్రి పార్థసారథి ప్రత్యేక చొరవ తీసుకుని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మంత్రి తో మాట్లాడి విజయవాడ మీదగా తిరుమల తిరుపతి వరకు 2 కొత్త సూపర్ లగ్జరీ బస్ సర్వీస్ లు, ప్రాముఖ్య పుణ్యక్షేత్రమైన త్రిపురాంతకం వెళ్లేందుకు యర్రగొండపాలెం వరకు సూపర్ లగ్జరీ బస్సు సర్వీస్, బెంగుళూరుకు 2 సూపర్ లగ్జరీ బస్ సర్వీసులు , విశాఖపట్నం సూపర్ లగ్జరీ బస్ సర్వీసు, హైదరాబాద్ 11 సూపర్ లగ్జరీ సర్వీసులు, కొత్త బస్సులు అందుబాటులోకి తీసుకురావడమే కాక ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉన్న రూట్లలో మరిన్ని బస్సు సర్వీసులు అందుబాటులోకి తీసుకురావడంతో నూజివీడు ప్రజలు ఎన్నో దశాబ్దాలుగా ఎదుర్కుంటున్న రవాణా సమస్యకు కొన్ని నెలల్లోనే పరిష్కారం చూపిన మంత్రి పార్థసారథికి నూజివీడు ప్రాంత ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తమ హర్షాన్ని తెలియజేస్తూ మంత్రి పార్థసారథికి కృత్ఞతలు తెలుపుతున్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) వికేంద్రీకరణ

**జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి. కె ఐ.ఏ.ఎస్**



ఏలూరు చీఫ్ బ్యూరో , ఏప్రిల్ 27 :పల్లె వెలుగు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) ను ఈ సోమవారం నుండి మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి కె, ఐ.ఏ.ఎస్., ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ") అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు,డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

# పరోక్షసేవగాజి బయలు వీరభద్రస్వామివారి విశేషపూజ



శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 27 పల్లె వెలుగు ) అమావాస్యను పురస్కరించుకుని లోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను నిర్వహిస్తున్నది. ఈ సాయంకాలం పూజాదికాలు నిర్వహించబడుతాయి. ప్రతీ మంగళవారం, అమావాస్యరోజులలో ఈ విశేషార్చనను జరిపించడం జరుగుతోంది. కాగా అమావాస్య రోజున భక్తులు కూడా పరోక్షసేవగా ఈ అర్చనను జరిపించుకునే అవకాశం కల్పించబడింది. ఈ రోజు పరోక్షసేవ ద్వారా 26 మంది భక్తులు ఈ విశేషపూజలను జరిపించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల నుండేకాకుండా కరా?టక, పంజాబ్, కేరళ, పశ్చిమబెంగాల్ తదితర ప్రదేశాల నుండి కూడా భక్తులు ఈ పూజలను జరిపించుకుంటున్నారు. అలాగే బ్రిటన్ నుండి కూడా ప్రవాస భారతీయులు ఈ పూజలను జరిపించుకుంటున్నారు. కాగా ఈ పూజాదికాల కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజను నిర్వహించబడుతుంది. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో వీరభద్రస్వామివారికి అభిషేకం జరిపించబడుతుంది. ఈ స్వామి ఆరాధన వలన గ్రహదోషాలు నివారించబడుతాయని, అరిష్టాలన్నీ తొలగి పోతాయని, ఎంతటి క్లిష్ట సమస్యలైనా పరిష్కరించబడతాయని, ప్రమాదాలు నివారించబడతాయని, సర్వకార్యానుకూలత లభిస్తుందని, అభీష్టాలు సిద్ధిస్తాయని పండితులు పేర్కొంటున్నారు. కాగా ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతుంది. సేవాకర్తలే కాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించే అవకాశం కల్పించబడుతుంది. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు



83339 01351 / 52 / 53 / లను సంప్రదించవచ్చును



## కూటమి ప్రభుత్వం రాకతో మత్స్యకారుల దశ మారింది



నూజివీడు చీఫ్ బ్యూరో , ఏప్రిల్, 27: పల్లె వెలుగు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే ఆర్థికసాయంను రెట్టింపు చేసి.. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర నిర్మాణ సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోనే 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ. 259 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. మత్స్యకార గ్రామాలకు గ్రామాలు టీడీపీకి అండగా నిలబడ్డాయని, వెనుకబడిన వర్గాల సంక్షేమం తెలుగుదేశం ధ్యేయమన్నారు. సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఇబ్బందులు పడకుండా ఆర్థిక సాయం చేయాలని నిర?యించామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచామన్నారు. ప్రజలందరికీ సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత పాలకులు ఫిష్ ఆంధ్ర పేరుతో రూ. 300 కోట్లు ఖర్చు పెట్టినా, . ఒక్క మత్స్యకారుని కుటుంబమైనా శతమానం అందలేదన్నారు. 2014లో తొలిసారిగా తెలుగుదేశం ప్రభుత్వమే వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు భృతిని ప్రవేశ పెట్టిందని, 2014-2019 మధ్య మత్స్యకారుల సంక్షేమం కోసం రూ.788 కోట్లు తమ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని, అంతేకాకుండా వలలు, పడవలు, ఐస్ బాక్సులు అదనంగా ఇచ్చామన్నారు. . దేశంలో ఉత్పత్తయ్యే మత్స్యసంపదలో 29 శాతం మన రాష్ట్రం నుంచే ఉంటోందన్నారు. ఏపీ నుంచే 32 శాతం మత్స్య సంపద ఎగుమతులు జరుగుతున్నాయని, . మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. . చేపల పెంపకం వల్ల ఎన్నో లాభాలున్నాయ్యని, . వీటి ద్వారా ప్రోటీన్ అధికంగా శరీరానికి అందుతుందని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలు వినియోగం పెరగాలని మంత్రి పార్థసారథి చెప్పారు.

## కొత్తూరు సుబ్బరాయుడు సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి..!





నంద్యాల జిల్లా:: పాణ్యం ప్రతినిధి::ఎస్.కొత్తూరు. ఏప్రిల్ 27 పల్లె వెలుగు ప్రముఖ శైవక్షేత్రం నంద్యాల జిల్లా, పాణ్యం మండలం, ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ఆదివారం అమావాస్య సందర్భంగా ఏపీ హైకోర్టు జడ్జి ఊటుకూరు శ్రీనివాసరావు, సతీమణి ఊటుకూరు లక్ష్మీ ప్రసన్న దంపతులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు నారాయణస్వామి, సురేష్ శర్మ, సుబ్బయ్య స్వామి, రోహిత్ శర్మలు ఆలయ అధికార సిబ్బంది ఆలయ మర్యాదలైన పూర?కుంభంతో స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర, నాగలింగేశ్వర స్వామివార్లకు అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపం నందు న్యాయమూర్తి దంపతులకు పూలమాలలు, శాలువాలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్రపటమును అందజేసి, ఆశీర్వదించి, ప్రసాదం అందజేశారు. అదేవిధంగా ఏలూరు రిజిస్ట్రేషన్ డిఐజి అధికారి మాధవి, న్యాయశాఖ మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ శేషాద్రి నాయుడులు పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్సై నరేంద్ర రెడ్డి, ఏఎస్ఐ రఫీ, పోలీసు సిబ్బంది, గ్రామ నాయకులు మిలిటరీ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంటలను అదుపులోకి తీసుకొచ్చిన అటవీ శాఖ సిబ్బంది



సిద్ధవటం పల్లె వెలుగు ఏప్రిల్ 27 సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో సిద్ధవటం, మద్దూరు, అటవీ బీట్లలో శనివారం రాత్రి అడవికి ఆకతాయిలు నిప్పు పెట్టడంతో అటవీ శాఖ సిబ్బంది ఫారెస్ట్ రేంజ్ అధికారి,కళావతి ఆధ్వర్యంలో బ్లోయర్స్, చెట్ల కొమ్మలు, వాటర్ పంపులు, ఉపయోగించి అడవి ప్రాంతంలో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిద్ధవటం అటవీ శాఖ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి మాట్లాడుతూ ఫారెస్ట్ రేంజ్ పరిధి సిద్ధవటం మద్దూర్ బీట్ అటవీ ప్రాంతంలో కొంతమంది ఆకతాయిలు నిప్పు పెట్టడంతో కొండ ప్రాంతంలో మంటలు ఎగిసిపడుతున్నట్లు సమాచారం రావడంతో మా సిబ్బంది అప్రమత్తమై అటవీ ప్రాంతాల్లోఎగసిపడుతున్న మంటలను వాటర్ పంపులు, చెట్ల కొమ్మలు బ్లోయర్స్ ఉపయోగించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారని,వన్యప్రాణుల సంరక్షణ కొరకై,అటవీ ప్రాంతం పచ్చదనం తోఉండేటట్లు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అటవీ ప్రాంతాలలో నిప్పు పెట్టడం వల్ల వన్యప్రాణులు అంతరించిపోయే ప్రమాదం ఉందని వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత వహించాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు సెక్షన్ ఆఫీసర్ సురేష్ బాబు ఎఫ్ బి ఓ లు, పెంచల రెడ్డి, దీపిక,, మధు, ఆది విశ్వనాథ్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, హైమావతి, ఏబీవో నారాయణరెడ్డి అటవీ సిబ్బంది పాల్గొన్నారు

## 99పైసలకే భూకేటాయింపులు పచ్చి అబద్ధం: ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



విజయవాడ చీఫ్ బ్యూరో ఏప్రిల్ 27పల్లె వెలుగు విశాఖ కేంద్రగా టీసీఎస్ ద్వారానే రూ. 1370కోట్ల పెట్టుబడులు, 12వేలమందికి ఉద్యోగాలు రాబోతున్నాయన్న చీఫ్‌విప్ జీవీ ఉరుసు కంపెనీకి 99పైసలకే భూకేటాయింపులన్న వైకాపా విమర్శల్ని ఖండించారు. రూ. 50లక్షల చొప్పున 56 ఎకరాలు, రూ. కోటి చొప్పున 3.5ఎకరా లు ఇచ్చిన వాస్తవాలు దాచి జగన్ అండ్ కో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండి పడ్డారు. ఇదే జగన్ వైకాపా అయిదేళ్ల పాలనలో కొత్త పరిశ్రమలు ఎందుకు రాలేదో, ఉన్న పరిశ్రమలు ఎందుకు పారిపోయాయో కూడా చెప్పాలని నిలదీశారు.

## ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి ఫరూక్..!!



నంద్యాల ప్రతినిధి :: ఏప్రిల్ 27 పల్లె వెలుగు నంద్యాల జిల్లా ఆటో నగర్ ప్రాంతంలో ఉన్న బెవరేజ్ లిక్కర్ గోడౌన్ లో ఉపాది కల్పించినందుకు కృతజ్ఞతగా సిఎం,డిప్యూటీ సిఎం,మంత్రులు ఎన్ ఎం డి. ఫరూఖ్ మరియు కొల్లు రవీంద్ర చిత్ర పటాలకు టీడిపి నాయకులు ఖాదర్ భాషా ఆద్వర్యంలో నంద్యాల మార్కెట్ యార్డ్ నందు పాలాభిషేకం నిర్వహించారు..!! ఈ సందర్భంగా టీడిపి నాయకులు ఖాదర్ భాష మాట్లాడుతూ. న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎం డి. ఫరూఖ్ ను 2024 ఎన్నికల సమయంలో హమాలీ కూలీలం అందరం కలసి,మాకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని విన్నవించుకోవడం జరిగిందన్నారు..!! ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మంత్రి ఫరూక్,మా అందరికీ న్యాయం చేసి,36 మంది హమాలీలకు ఉపాధి కల్పించి,దాదాపు 60 కుటుంబాలకు జీవనోపాధి కల్పించిన దేవుడు మంత్రి ఫరూఖ్ అని అన్నారు..!!

## గంగవరం ప్రసాద్ రెడ్డి ఆహ్వానం మేరకు విందుకు హాజరైన ఎమ్మెల్యే భూమా దంపతులు



ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 27పల్లె వెలుగు

✓ ఆళ్లగడ్డ పట్టణం ఎం.వి నగరం కు చెందిన గంగవరం ప్రసాద్ రెడ్డి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి విందుకు హాజరయ్యారు వారు అక్కడికి చేరుకోగానే గంగవరం ప్రసాదరెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రవి చంద్ర రెడ్డి. సుబ్రహ్మణ్యం. ప్రసాద్. పెద్దన్న. రామసుబ్బారెడ్డి. పుల్లారెడ్డి. కృష?య్య పాల్గొన్నారు...

## చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య అమానుషం: కాంగ్రెస్ పార్టీ ఏపీ స్టేట్ సెక్రటరీ మైనార్టీ శంషుల్ హక్



ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 27 పల్లె వెలుగు ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ దారుణ హత్య కావడం అమానుషమని ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల చూసి ఓర్వలేక హత్య చేశారని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర సెక్రటరీ శంసుల్ హక్ తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్ర కమిటీ పూర్తి గా ఖండిస్తుందన్నారు అనంతపురం జిల్లా ఎస్పీ ఎవరైతే హత్యకు పాల్పడ్డారో వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇటువంటి హత్యలు దారుణాలు ఎక్కువ అయ్యాయన్నారు ఇటువంటి మళ్ళీ పునరావతం కాకుండా ఏపీ హోం శాఖ మంత్రి అనిత గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com